RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 180 | జులై 31 శుక్రవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 180 | July 31 Fryday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలి 2

## ఫ్రాన్స్‌లో కార్చిచ్చు



**పారిస్ జనసంఘర్షణ**
ఫ్రాన్స్‌లోని గిరోండ్ ప్రాంతంలో చెలరేగిన తీవ్రమైన కార్చిచ్చు భారీ విధ్వంసం సృష్టిస్తోంది. తీవ్రమైన ఉష్ణోగ్రతలు, దీర్ఘకాలిక కరువు, వేగంగా వీస్తున్న బలమైన గాలుల కారణంగా మంటలు వేగంగా విస్తరిస్తూ ఇప్పటికే పారిస్ నగర వైశాల్యానికి దాదాపు నాలుగు రెట్లకు సమానమైన వేలాది హెక్టార్ల అటవీ ప్రాంతాన్ని దహనం చేశాయి. ఈ భయానక వాతావరణంలో ముందస్తు జాగ్రత్తగా లక్షలాది మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌కు చేరే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో, ఇప్పటికే అదుపులోకి వచ్చిన ప్రాంతాల్లో సైతం వేడి పొడి గాలుల వల్ల మంటలు మళ్లీ రాజుకుంటాయనే ఆందోళనతో అధికారులు

# తెలంగాణను విద్యాపరంగా

# అగ్రగామిగా నిలబెడుతాం..

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ జనసంఘర్షణ**
తెలంగాణను విద్యాపరంగా దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం లో ఉపాధ్యాయుల బృందంతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి ఏకంగా 9 శాతం నిధులు కేటాయించామని, ఓట్ల రాజకీయం కోసం కాకుండా పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడమే ధ్యేయంగా విద్యాశాఖను స్వయంగా తానే పర్యవేక్షిస్తున్నానని తెలిపారు. ప్రాజెక్టుల కంటే పిల్లల చదువులకే తన మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.
చిన్నతనంలోనే పిల్లలను హాస్టళ్లలో వేయడం వల్ల కుటుంబ బంధాలు దెబ్బతింటున్నాయని, అందుకే మండలాన్ని ఒక క్లస్టర్‌గా తీసుకుని విద్యా ప్రణాళికలు రూపొందిస్తున్నామని వెల్లడించారు. విద్యాబోధనలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ఏటా 10 నుండి 12 మంది ఉపాధ్యాయులను విదేశాలకు పంపిస్తామని ప్రకటించారు. టీచర్ల ప్రమోషన్లు, బదిలీల బాధ్యతను తానే చూసుకుంటానని, అడగకుండానే ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు వేస్తున్నామని గుర్తుచేశారు. ఈ క్రమంలోనే "2034 వరకు నేనే సీఎంగా

➤ మిగతా 2వ పేజిలో..

## ఉత్తర తెలంగాణాలో

# భారీ వర్షాలు

### పొంగిపొర్లు తున్న వాగులు వంకలు



**కరీంనగర్ జనసంఘర్షణ**
వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తున్నాయి. మహారాష్ట్ర, తెలంగాణ ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరి, ప్రాణహిత నదులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఈ వరద ప్రవాహంతో రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలు జలకళను సంతరించుకున్నాయి. నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టుకు ఏకంగా 77,442 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో రాగా, అధికారులు 6 గేట్లు ఎత్తి 67,000 క్యూసెక్కుల ?టిని దిగువకు విడుదల చేస్తున్నారు.
నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి 12,900 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండటంతో నీటిమట్టం 17.103 టీఎంసీలకు పెరిగింది. అలాగే స్వర్ణ ప్రాజెక్టుకు 10 వేల

## ప్రధాని రాజీనామా చేసి

## ఇన్స్‌ఫ్లూయెన్సర్‌గా మారాలి

**కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే**



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పదవికి రాజీనామా చేసి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా మారడమే మంచిదని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే వ్యంగ్యాస్త్రాలు విసిరారు. దేశాన్ని పాలించడం కంటే ఇన్‌ఫ్లుయెన్సర్‌గానే మోదీ చిఅప్పాక రాణించగలరని, బాధ్యతలను మరో సమర్థుడైన నాయకుడికి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఢిల్లీ నిరసనలు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా అనంతరం మహారాష్ట్రలోని పుణెకు చేరుకున్న సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో ఆందోళనలు విరమించిన తర్వాత కూడా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులను గుర్తించి వేధిస్తున్నాయని అభిజీత్ ఆరోపించారు. యువతను ఉగ్రవాదులుగా కాకుండా దేశ భవిష్యత్తుగా చూడాలని, వారిపై వేధింపులు వెంటనే ఆపకపోతే రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. విద్యాశాఖ మంత్రి రాజీనామాతో విద్యార్థుల ఆగ్రహం చల్లారలేదని, ఇది మొత్తం కేంద్ర ప్రభుత్వంపై ఉన్న అసంతృప్తి అని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెల్లెట్ గన్లు ఉపయోగించిన ఘటనపై స్పందిస్తూ... ఆదేశాలు ఇచ్చింది అమిత్ షా అయినా, మరొకరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

# ఇరాన్‌కు చైనా ఆయుధాలిస్తోంది..

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
అమెరికా విమానాలు, హెలికాప్టర్లను లక్ష్యంగా చేసుకునే అత్యాధునిక ఆయుధాలను చైనా నుంచి ఇరాన్‌కు చేరవేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్న వార్తలపై అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దాదాపు 60 మిలియన్ డాలర్ల విలువైన 400 భుజాలపై ఉంచుకుని పేల్చే (షోల్డర్ ఫైర్డ్) ఎయిర్ డిఫెన్స్ క్షిపణి వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు ఇరాన్ ఒప్పందం కుదుర్చుకుందని, ఈ ఆయుధాలను పాకిస్తాన్ మార్గం గుండా ఇరాన్‌కు తరలించేందుకు ప్లాన్ చేశారని అంతర్జాతీయ వార్తా సంస్థలు వెల్లడించాయి. ఈ వార్తలపై స్పందించిన ట్రంప్, ఇరాన్‌కు ఎలాంటి ఆయుధాలనూ విక్రయించబోమని చైనా అధ్యక్షుడు

# తెలంగాణాను విద్యాపరంగా అగ్రగామిగా నిలబెడుతాం..

**మొదటిపేజీ తరువాయి...** ఉంటాను, ఎలాంటి సందేహాలు వద్దు” అని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడుల్లో చదివితే ‘తెలంగాణ సీఎం అవుతాను’ అని పిల్లలు ధైర్యంగా చెప్పాలని, తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి వచ్చానని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందిస్తూ, విద్యాశాఖ మంత్రి లేరని తన రాజీనామా డిమాండ్ చేయడంపై మండిపడ్డారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్, స్నాక్స్ అందిస్తున్నందుకు రాజీనామా చేయాలా అని ప్రశ్నించారు. తమ హయాంలో విద్యావ్యవస్థ బలోపేతమై దేశంలో 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరిందని చెప్పారు. దేశంలో ప్రధాని మోదీ హయాంలోనే అత్యధికంగా అప్పులు పెరిగాయని ఆరోపించారు. ప్రతి ఆరు నెలలకొకసారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై సమస్యలు పరిష్కరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రధాని రాజీనామా చేసి ఇన్‌ఫ్లూయెన్సర్‌గా మారాలి

**మొదటిపేజీ తరువాయి...**
చేశారు. 36 రోజుల సుదీర్ఘ పోరాటం తర్వాత సీజేపీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు చేసుకోవడాన్ని ఆయన సమర్థించుకున్నారు. విద్యార్థుల ఆత్మహత్యల తర్వాత రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్‌ను పార్లమెంట్‌లో బీజేపీ సన్మానించడం తీవ్ర సిగ్గుచేటని మండిపడ్డారు. పేపర్ లీక్ కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తామని చెప్పిన మోదీ మాటలకు, సీబీఐ లాయర్ విచారణకు హాజరుకాకపోవడానికి ఉన్న వైరుధ్యాన్ని ఎత్తిచూపారు. అలాగే నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... ఆమె ఒక పార్ట్‌టైమ్ రాజకీయ నాయకురాలని, అందుకే ఆమె వ్యాఖ్యలను తాను సీరియస్‌గా తీసుకోనని కొట్టిపారేశారు.

## పెద్దపులి సంచారం తీవ్ర కలకలం

**కొయ్యలగూడెం సమీపంలో సంచరిస్తున్నట్లు గుర్తింపు**

**రాజమండ్రి :** జిల్లాలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పెద్దపులి తూర్పు గోదావరి నుంచి ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చేరుకోవడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గత కొన్ని రోజులుగా తూర్పు గోదావరి జిల్లా దేవరాపల్లి, గోపాలపురం మండలాల్లో అలజడి సృష్టించిన పెద్దపులి.. కొయ్యలగూడెం మండలం మంగపతిదేవిపేట సమీపంలోని అటవీ ప్రాంతంతో సంచరిస్తోంది. ట్రాకర్ ద్వారా పులి కదలికలను గుర్తించిన అటవీశాఖ అధికారులు బుధవారం అర్ధరాత్రి నుంచే గ్రామస్థులను అప్రమత్తం చేశారు. ఉదయం పొలాలకు వెళ్లిన రైతులు పులి పాద ముద్రలను రెండు ఆవులపై దాడి చేసి చంపినట్లు గుర్తించారు. అధికారులు అక్కడే ఉండి పులి కదలికలపై ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గోపాలపురం మండలం నుంచి కొయ్యలగూడెం మండలం పరిధిలోని మంగపతిదేవిపేట, మెత్తప్పగూడెం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రేడియో కాలర్ సిగ్నల్స్ ఆధారంగా పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, దాని జాడ కోసం ప్రత్యేక బృందాలతో అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. రేడియో కాలర్ సిగ్నల్ ప్రకారం.. పులి కేవలం 100 మీటర్ల పరిధిలోనే ఉన్నట్లు గుర్తించినప్పటికీ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వర్షం తగ్గిన వెంటనే పులి సంచారాన్ని మరింత స్పష్టంగా ట్రాక్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. పులి సంచారం నేపథ్యంలో ఏజెన్సీ పరిసర గ్రామాల ప్రజలను అటవీ శాఖ అప్రమత్తం చేసింది. ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పొలాల్లో ఉన్న పశువులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పులి కనిపించినా లేదా దాని అడుగుజాడలు గుర్తించినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# ఉత్తర తెలంగాణాలో భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి...** క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేడిగడ్డ (లక్ష్మీ) బ్యారేజీ వద్ద వరద ఉధృతి ప్రమాదకర స్థాయిలో ఉండటంతో అధికారులు మొత్తం 85 గేట్లను ఎత్తివేసి వచ్చిన వరదను వచ్చినట్లే (లక్ష క్యూసెక్కులకు పైగా) దిగువకు పంపుతున్నారు. భద్రాచలం వద్ద కూడా గోదావరి నీటిమట్టం క్రమంగా పెరుగుతూ 27 అడుగులకు చేరింది. దక్షిణ తెలంగాణలో కృష్ణా పరివాహకంలోనూ జూరాల ప్రాజెక్ట్ గేట్లను ఈ సీజన్‌లో తొలిసారిగా ఎత్తి నీటిని విడుదల చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని నర్సాపూర్, శాంతా పూర్ వాగులు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ములుగు జిల్లా వాజేడు వద్ద తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతం భయానకంగా ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో పర్యాటకుల భద్రత దృష్ట్యా సందర్శనను అటవీశాఖ అధికారులు నిలిపివేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ములుగు జిల్లా వాజేడులో అత్యధికంగా 16.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, ఏటూరునాగారం, సర్వాయిపేట, జైపూర్, బెజ్జూర్ ప్రాంతాల్లోనూ 14 సెంటీమీటర్లకు పైగా భారీ వర్షం కురిసింది. ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా, మరో 6 జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. వర్షాల తీవ్రత దృష్ట్యా జగిత్యాల జిల్లాలో పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాగులు, జలాశయాల వద్దకు వెళ్లవద్దని అధికారులు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు.

## ఉత్తరాంధ్రకు మకుటాయమానం.. భోగాపురం విమానాశ్రయం

**ఆంధ్రుల సంస్కృతి, సంప్రదాయాలు**

**ఉట్టిపడేలా రూపుదిద్దుకున్న టెర్మినల్**

**గ్లోబల్ ఇమేజ్‌కి చిరునామా భోగాపురం ఎయిర్‌పోర్ట్**

**-మంత్రి కందుల దుర్గేష్**

**భోగాపురం, జులై 30 :** ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చే భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఈ ప్రాంత రాజకీయ, ఆర్థిక, పర్యాటక వృద్ధికి ప్రధాన చిరునామాగా మారనుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ఆగస్టు 1న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా జరగనున్న “అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం” ప్రారంభోత్సవ ఏర్పాట్లను బుధవారం ఆయన సహచర మంత్రులతో, ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ లోపల ఏర్పాటు చేసిన సాంస్కృతిక కట్టడాలు, కళాకృతులను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించగా సంబంధిత వివరాలను సాంస్కృతిక శాఖ సంచాలకులు రేగుళ్ల మల్లిఖార్జున రావు వివరించారు. అనంతరం టెర్మినల్ భవనంలో ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం ప్రస్ఫుటించేలా చేసిన ఏర్పాట్లను మంత్రి దుర్గేష్ కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..అభివృద్ధికి రెక్కలు వచ్చినట్లుగా, ఉత్తరాంధ్రకు గ్లోబల్ లుక్ వచ్చేలా దర్శనమిస్తున్న ఈ ఎయిర్‌పోర్ట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొబ్బిలి వీణలు, కూచిపూడి నృత్య భంగిమలు, ఏటికొప్పాక బొమ్మలు, తోలుబొమ్మలాట చిత్రాలు, కలంకారీ పెయింటింగ్స్ ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి అద్దంపట్టేలా ఉంటూ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రత్యేకించి శ్రీశైలం, తిరుమల, లేపాక్షి నంది వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, మన్యం అందాలను చాటిచెప్పే డిజిటల్ స్క్రీన్‌లు, వాల్ పెయింటింగ్స్‌తో ఆంధ్రా వైభవం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకునేలా ఉందని అభినందించారు.’ఫ్లైయింగ్ ఫిష్’ ఆకారంలో రూపొందించిన టెర్మినల్ డిజైన్, విద్యుద్దీపాలంకరణతో అత్యంత సుందరంగా ఉందన్నారు. అంతేగాక ఎయిర్‌పోర్టులోని ఏరో బ్రిడ్జ్, ఏరో ట్రాఫిక్ కంట్రోల్ టవర్, రన్‌వే, టాక్సీవేలు, ఏప్రాన్ ప్రాంతాలు, అప్రోచ్ రోడ్లను మంత్రి దుర్గేష్ నిశితంగా పరిశీలించారు. హైస్పీడ్ సెక్యూరిటీ స్కానింగ్, ఫాస్ట్ డిజిటల్ చెక్-ఇన్, సెల్ఫ్ బ్యాగేజ్ డ్రాప్ ఇ-గేట్స్, విశాలమైన పార్కింగ్ స్థలాలు, ఎస్కలేటర్లు, ఎలివేటర్లు వంటి ఆధునిక వసతులు ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి అనుభూతిని అందిస్తాయని తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నమూనాను పరిశీలించి అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విశాఖ రైల్వే జోన్‌తో పాటు భోగాపురం ఎయిర్‌పోర్టు ద్వారా కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి పెద్దపీట వేసిందని మంత్రి తెలిపారు. ఈ విమానాశ్రయం వల్ల ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు తరలివస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.పర్యాటకం, విమానయాన, పారిశ్రామిక రంగాలలో విపరీతమైన అవకాశాలు పెరుగుతాయని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర భవిష్యత్తును మార్చే గేమ్ చేంజర్ ఈ ఎయిర్ పోర్ట్ అని చెబుతూ.. విశాఖ ఎకనామిక్ రీజియన్‌లో ఇది కీలక భూమిక పోషిస్తూ, ఆంధ్రప్రదేశ్‌కు గ్లోబల్ ఇమేజ్ తీసుకొస్తుందని మంత్రి

# ఫ్రాన్స్‌లో కార్చిచ్చు

**మొదటిపేజీ తరువాయి...** ప్రజలను ఇళ్లకు వెళ్లకుండా ఆంక్షలు కొనసాగిస్తున్నారు. ఈ మంటలు ప్రస్తుతం ఫ్రాన్స్‌కు చెందిన అత్యంత కీలకమైన రక్షణ, ఏరోస్పేస్, అణు పరిశోధనా కేంద్రాల వైపు వేగంగా వ్యాపిస్తుండటం తీవ్ర కలకలం రేపుతోంది. ముఖ్యంగా రఫేల్ యుద్ధ విమానాల అసెంబ్లీ యూనిట్లు, అణ్వాయుధ వ్యవస్థకు ఉపయోగించే ఎం51 క్షిపణి ఇంధన తయారీ కేంద్రాలకు కేవలం 12 కిలోమీటర్ల సమీపంలోకి మంటలు చేరుకున్నాయి. దీంతో అధికారులు అప్రమత్తమై ఈ వ్యూహాత్మక ప్రాంతాలకు రక్షణగా బుల్డోజర్ల సహాయంతో చుట్టూ ఉన్న చెట్లు, పొదలను తొలగిస్తూ ఫైర్‌బ్రేక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు వేలాది మంది సైనిక బలగాలు కూడా మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

# ఇరాన్‌కు చైనా ఆయుధాలిస్తోంది..

**మొదటిపేజీ తరువాయి...** షీ జిన్‌పింగ్ గతంలో తనకు స్వయంగా హామీ ఇచ్చారని, ఇప్పుడు ఈ తరహా ఆయుధ సరఫరా వార్తలు తనను నిరాశకు గురిచేశాయని వ్యాఖ్యానించారు. టెహ్రాన్ పక్షాన హాంకాంగ్‌కు చెందిన ‘ఝూంగ్‌కింగ్ బావోషాంగ్ ఇంటర్నేషనల్ ఇన్వెస్ట్‌మెంట్’ సంస్థ ఈ డీల్‌లో మధ్యవర్తిగా వ్యవహరిస్తోందని, ఉత్తర చైనా నుంచి బయలుదేరే ఈ క్షిపణులను రోడ్డు మార్గంలోనా లేక గగనతలంలోనా అన్నది స్పష్టత లేకుండా పాకిస్తాన్ ద్వారా ఇరాన్‌కు చేరవేస్తారని కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ వార్తలను చైనా తోసిపుచ్చినప్పటికీ, ఇరాన్‌కు సైనిక సహకారం అందించవద్దని చైనా, రష్యాలను ట్రంప్ ఇదివరకే తీవ్రంగా హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం తీవ్ర ప్రాధాన్యత సంతరించుకుంది.

# భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలి

ఛత్తీస్‌గఢ్ మీదుగా పయనిస్తున్న తీవ్ర వాయుగుండం, చురుగ్గా ఉన్న నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలంగాణవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల అధికారులతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.

వాగులు, వంకలు, జలాశయాల వద్ద ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, ప్రమాదకర ప్రాంతాల్లోని ప్రజలను అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు లేదా పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. కలెక్టర్లు, పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల రవాణా, విద్యుత్, తాగునీటి సరఫరాకు ఆటంకం కలగకుండా న్ణ=ూ, +ఎవీజ, ట్రాఫిక్ పోలీసులు కలసికట్టుగా చర్యలు తీసుకోవాలన్నారు.

నాలుగు రోజుల క్రితం వరకు రాష్ట్రంలో ఉన్న 30 శాతం వర్షపాతం లోటు గత రెండు రోజుల వర్షాలతో భర్తీ అయి సాధారణ స్థాయికి చేరుకుందని మంత్రి తెలిపారు. రానున్న రెండు రోజుల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన ఉన్నందున ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల జిల్లాలకు రెడ్ అలర్ట్... నిజామాబాద్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ జిల్లాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి అప్రమత్తంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు.

# భారీ వర్షాలు ఘనాపూర్ ఆనకట్టను పరిశీలించిన ఎస్పీ

- సెల్ఫీలు, వీడియోల కోసం ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.
- ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు పోలీసు పికెట్లు ఏర్పాటు.
- వర్షాల వేళ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30(జన సంఘర్షణ)

భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయలలోని ఘనాపూర్ ఆనకట్టను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం,నీటి మట్టం, పరిసర ప్రాంతాల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆనకట్ట పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నీటి ప్రవాహం వద్ద సెల్ఫీలు, వీడియోలు తీసేందుకు ప్రయత్నించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హెచ్చరించారు. పర్యాటకులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని,వరద నీటిలోకి దిగడం ,నీటి ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడవద్దని సూచించారు. ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. నీటి ప్రవాహం పెరిగిన సమయంలో పశువులను వాగులు, కాలువలు, ఇతర నీటి ప్రవాహ ప్రాంతాల వైపు తీసుకెళ్లవద్దని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజల రాకపోకలను నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ పరిస్థితిని



నిరంతరం పర్యవేక్షించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలు పోలీసుల సూచనలు పాటిస్తూ వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ వెంట ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి,మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, పాపన్నపేట పీఎస్ ఎస్‌ఐ శ్రీనివాస్‌గౌడ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.


# ఆఫీసర్స్ బి కేర్ ఫుల్

- అధికారులకు సెలవులు రద్దు, అత్యవసరమైతేనే సెలవులు పెట్టాలి.
- అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి.
- అధికారులందరూ అందుబాటులో ఉండాలి.
- కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30(జన సంఘర్షణ)




అధిక వర్షాలతో అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుంచి గూగుల్ మీట్ సమావేశం జిల్లా అధికారులతో నిర్వహించారు. మండలాలవారిగా అధిక వర్షాలతో జరిగిన పరిస్థితులను స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో, స్పెషల్ ఆఫీసర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ..అధిక వర్షాల వల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలందరూ అత్యవసరం ఉంటే తప్ప బయటకు రావాలన్నారు. అధికారులందరూ అందుబాటులో ఉండాలని, అత్యవసరం ఉంటే తప్ప అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. కలెక్టరేట్లో 9391942254 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఎటువంటి ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకూడదనీ, అత్యవసర పరిస్థితులలో ప్రజలను రక్షించేందుకు రోప్స్, డ్రోన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలనీ సూచించారు. చెరువులు, కల్వర్టులు, కుంటలలో నీరు ప్రవాహం రీచ్ అయ్యే అవకాశం ఉన్న దగ్గర సైన్ బోర్డులు పెట్టి చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ హాస్టల్స్ అంగన్వాడి సెంటర్స్, రూఫ్ లీకేజీ ఉన్నట్లయితే ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లలో ప్రజలకు నివాసం ఉండకుండా చర్యలు చేపట్టాలనీ అధికారులను ఆదేశించారు దూప్ సింగ్ తండా వర్షాలు అధికమై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహిస్తే ప్రజలకు రాకపోకలు ఇబ్బంది కలకుండా



ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టి సారించాలన్నారు. జిల్లా పంచాయతీ శాఖ ద్వారా సెక్రటరీలు ఎంపీవో లు సమన్వయంతో శానిటేషన్ పై ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ,నీరు నిల్వ ఉండు ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడర్ ఫాగింగ్ నిర్వహించాలన్నారు. వర్షాలు అధికంగా కురుస్తున్నందు వల్ల విద్యుత్ ప్రమాదాల జరిగే అవకాశం ఉన్నందున తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. మెడికల్ ఆఫీసర్స్ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజారోగ్య పరిరక్షణ ధ్యేయంగా కృషి చేయాలన్నారు. అంటూ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాము కాటు, అంటువ్యాధుల, సీజనల్ వ్యాధుల మందులు అందుబాటులో ఉండాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జెడ్పీ సి ఈ వో ఎల్లయ్యా, జిల్లా అధికారులు,ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు స్పెషలాఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటీస్ ఫౌండేషన్‌లో భారీ ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లాలోని హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటీస్ ఫౌండేషన్ వివిధ విభాగాల్లో అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. హోటల్, ఫుడ్, హాస్పిటాలిటీ, మార్కెటింగ్,ఫుడ్ టెక్నాలజీ, మెకానికల్,ఎలక్ట్రికల్, ఐటీ, హెచ్‌ఆర్,అకౌంట్స్ తదితర రంగాల్లో అనుభవం కలిగిన వారికి ఈ అవకాశాలు అందుబాటులో ఉన్నాయనీ, భర్తీ చేయనున్న పోస్టుల్లో ఆపరేషన్ మేనేజర్, ప్రొడక్షన్ మేనేజర్, ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్, డిస్ట్రిబ్యూషన్ మేనేజర్, డిస్ట్రిబ్యూషన్ ఎగ్జిక్యూటివ్, మెయింటెనెన్స్ మేనేజర్, మెయింటెనెన్స్ ఎగ్జిక్యూటివ్, స్టోర్ ఇన్‌చార్జ్, స్టోర్ ఎగ్జిక్యూటివ్, క్వాలిటీ ఇన్‌చార్జ్, క్వాలిటీ ఎగ్జిక్యూటివ్, క్వాలిటీ జూనియర్ ఎగ్జిక్యూటివ్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్, కుక్స్/షెఫ్స్, ఐటీ ఎగ్జిక్యూటివ్, ప్రొక్యూర్‌మెంట్/పర్చేజ్, అకౌంట్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు సంబంధిత విద్యార్హతలు, అనుభవం కలిగి ఉండాలి. పోస్టును బట్టి 1 సంవత్సరం నుంచి 10 సంవత్సరాలకు పైగా అనుభవం అవసరం ఉంటుంది. వయోపరిమితి పోస్టును బట్టి 21 నుంచి 45 సంవత్సరాల మధ్య నిర్ణయించబడింది. ఎంపికైన అభ్యర్థులకు అర్హత, అనుభవాన్ని బట్టి రూ.18,000 నుంచి రూ.80,000 వరకు వేతనంఅందజేయబడుతుంది. కుక్స్/షెఫ్స్ పోస్టులకు వేతనం అనుభవాన్ని బట్టి నిర్ణయిస్తారు. అన్ని పోస్టుల వర్క్ లొకేషన్ మెదక్ ఉంటుంది.ఉద్యోగ అవకాశాలను వినియోగించుకోవాలనుకునే యువత, అనుభవజ్ఞులు తమ అర్హతలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటీస్ ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.అర్హత,అనుభవం కలిగిన అభ్యర్థులు



వెంటనే దరఖాస్తు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9372478535 సంప్రదించాలని, సోమవారం రోజున మెదక్ ప్రైవేట్ ఐ టి ఐ సబ్ (స్టేషన్ ఎదురుగా )లో 03-08-2026 రోజున జాబ్ మేళా ఉంటుందని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# రామాయంపేట ఒకటవ వార్డు ఎర్రం జయరాములు ఇల్లు కూలిపోవడం జరిగింది

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీలో అకాల వర్షం కారణంగా 7 వార్డ్ కు చెందిన సక్కుబాయి 1 వార్డు చెందిన ఎర్రం జయరాములు వారి ఇల్లు కూలిపోవడం జరిగింది. ఆ విషయం తెలుసుకుని వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలబడిన రామాయంపేట మున్సిపల్ చైర్పర్సన్ గజవాడ లావణ్య నాగరాజ్ వారితోపాటు మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరం శంకర్, బుర్ర రమేష్, మానుక శివ, నక్క శ్రీను, మంగల్ పవన్ వారితోపాటు వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులను అందజేసిన లన్స్ క్లబ్ బోధన్ శ్రీహరి సేవ సభ్యులు

రుద్రూర్:జులై 30( జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం జూలై గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శ్రీహరిసేవ ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. బోధన్ పట్టణంలోని గంజి రోడ్ లో నివాసము ఉంటున్న నిరుపేద, అనాధ మహిళకు క్లబ్ సభ్యులు నిత్య అవసరం సరకులను అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ కొత్తపల్లి నవిత శ్రీకాంత్ మాట్లాడుతూ గంజి రోడ్ లో నివసిస్తున్న మహిళ పురోగతి తెలుసుకొని ఆమెకు నిత్యవసర సరుకులు అందజేయడం ఆనందంగా ఉందని సరుకులు తీసుకున్న బాధితురాలు కళ్ళల్లో ఆనందాన్ని చూసి ఎంతో బాధ అనిపించిందని సమాజంలో ఇలాంటి వారికీ మన అందరము సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇంకా ఈ ఒక్క కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి లయన్ తన్నీరు రాజ్యలక్ష్మి క్లబ్ సభ్యురాలు లయన్ మంజూష కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల హెచ్చరిక

- రుద్రూరు మండలం ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి

రుద్రూర్:జులై 30( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి. అవసరం లేకుంటే ఇళ్ల నుంచి బయటకు రావద్దు. వాగులు, వంకలు, చెరువులు, కాలువలు దాటే ప్రయత్నం చేయవద్దు. నీటిలో మునిగిన రహదారులపై వాహనాలు నడపవద్దు. విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండండి. పిల్లలను ఒంటరిగా బయటకు పంపవద్దు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వండి. అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించండి. మీ భద్రతే మా బాధ్యత. అప్రమత్తంగా ఉండండి. సురక్షితంగా ఉండండి. రుద్రూరు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు.

# మృతురాలు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, బియ్యం పంపిణీ..

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ లో ఇటీవల 7వ వార్డులో కమఠం దేవమ్మా మరణించిన విషయము తెలుసుకుని రామయంపేట మున్సిపల్ చేర్మెన్ గజావాడ లావణ్య నాగరాజు విచారం వ్యక్తంచేసి దేవమ్మా కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి తక్షణ సహాయంగా 5,000 రూపాయలు, 50 కిలోల బియ్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ద్వారా అందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గజవాడ నాగరాజు, బైరామ్ కుమార్, చింతల యాదగిరి, మధునాల స్వామి గౌడ్, తౌంటవాలి యాదగిరి, గావు భాస్కర్, బొట్ల బాబు, బొర్రా అనిల్, అసాది రాజు, బైరాం శంకర్, బైరం శ్రీనివాస్ ,ఒడ్డి స్వామి, బైరాం పెద్ద స్వామి, బొర్రా రమేష్, గావు సతీష్, ఉట్ల బాబు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

- యశోద ఆసుపత్రిలో పరామర్శ. కుటుంబ సభ్యులకు ధైర్యం.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)



బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య, పిల్లలు, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. భగవంతుని ఆశీస్సులతో పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరలోనే పూర్తిగా కోలుకుని ప్రజాసేవలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచిస్తూ వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వీరి వెంట మెదక్ జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

# జెసిబి సహాయంతో మూడవ వార్డులో రిజిస్టార్ కార్యాలయం ముందు వర్షపు నీరు వెళ్లేందుకు కాలువ తీసి రోడ్డుపై నీళ్లు లేకుండా చేశారు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా రామాయంపేటలో 3వ వార్డులో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో గత కొన్ని రోజులుగా వర్షపు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు, మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు గూగులోత్ రవి సంఘటనా స్థలాన్ని సందర్శించి, జేసీబీ సహాయంతో నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగించే పనులను ప్రారంభించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను త్వరితగతిన పరిష్కరించేందుకు మున్సిపాలిటీ చర్యలు చేపట్టింది. ప్రజల సంక్షేమమే మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ చింతల యాదగిరి, కాంగ్రెస్ నాయకులు, పాల్గొనడం జరిగింది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
31 జులై 2026

# పట్టణప్రజలకు అందుబాటులో లేని మున్సిపాల్ కమిషనర్ తీరును ఖండిస్తున్నాం

- అభివృద్ధి నిధులను సద్వినియోగం చేసి పట్టణ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.
- తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్ పార్టీ).

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30(జన సంఘర్షణ)**

మెదక్ పట్టణంలోని తెలంగాణ రక్షణశేన (టీఆర్ఎస్ పార్టీ) కార్యాలయంలో మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రజా సమస్యలు పట్టణ అభివృద్ధిపై పట్టించుకోవడం లేదుని తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్ పార్టీ ) మెదక్ నియోజకవర్గ ఇంచార్జి బట్టి అజయ్ ఆరోపించారు. గురువారం రోజున ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ మున్సిపాల్ చట్టం--2019 ప్రకారం మున్సిపల్ కమిషనర్ ఒక మున్సిపాలిటీకి ముఖ్య కార్యనిర్వాహక అధికారి అని పేర్కొన్నారు.పట్టణంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రోడ్లు, ప్రజారోగ్యం, మురుగునీటి నిర్వహణ, శ్మశాన వాటికలు, డంప్‌యార్డులు, వీధి దీపాలు, నీటి సరఫరా, ప్రజా భద్రతతో పాటు అన్ని మున్సిపల్ సేవలను సమర్థవంతంగా నిర్వహించడం కమిషనర్ చట్టబద్ధమైన బాధ్యత అని గుర్తు చేశారు.ప్రస్తుతం వర్షాకాలంలో మెదక్ పట్టణంలోని అనేక కాలనీలో డ్రైనేజీలు పొంగిపొర్లి మురుగునీరు ఇళ్లలోకి, వ్యాపార సముదాయాల్లోకి చేరుతున్నప్పటికీ, ప్రజలు ఫోన్ చేసినా, ప్రజాప్రతినిధులు సంప్రదించినా మున్సిపల్ కమిషనర్ స్పందించడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం అత్యంత విచారకరమని అన్నారు. రోడ్ల దుస్థితిపై వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన ప్రజలను, "మీరు ప్రాపర్టీ ట్యాక్స్ కట్టారా? వాటర్ ట్యాక్స్ కట్టారా?" అని ప్రశ్నించడం ప్రజలను అవమానించే చర్య అని విమర్శించారు.పన్నులు వసూలు చేయడం మున్సిపాలిటీ హక్కు అయినప్పటికీ, అభివృద్ధి పనులు చేయడం మున్సిపాలిటీ బాధ్యత అని స్పష్టం చేశారు.పన్నులు చెల్లించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే అధికారం మున్సిపాలిటీకి ఉన్నప్పటికీ, మొత్తం పట్టణానికి అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి ప్రాథమిక సేవలను నిర్లక్ష్యం చేయడానికి అది కారణం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వం నుండి మెదక్ మున్సిపాలిటీకి భారీ మొత్తంలో అభివృద్ధి నిధులు మంజూరైన విషయాన్ని గుర్తు చేస్తూ, 2024-25 ఆర్థిక సంవత్సరంలో జి.ఓ.ఆర్.టి. నెం. 723 ద్వారా 29 అభివృద్ధి పనులకు రూ.18.70 కోట్ల పరిపాలనా అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రూ.15 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.3.70 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు.అలాగే జి.ఓ. నెం. 51 ద్వారా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.30.29 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సవరించిన అనుమతి లభించిందని తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు,బీటీ రోడ్లు, డ్రైనేజీలు,అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్, సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, పార్కులు, కల్వర్టులు, ఫుట్‌పాత్‌లు, వీధి దీపాలు, తాగునీటి సరఫరా, డంప్‌యార్డులు, శ్మశాన వాటికలు, కమ్యూనిటీ మౌలిక సదుపాయాలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు వంటి పనులు చేపట్టవచ్చని వివరించారు. టెండర్లు పూర్తై, వర్క్ ఆర్డర్లు జారీ అయినప్పటికీ కాంట్రాక్టర్లకు సరైన మార్గదర్శకాలు ఇవ్వడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. ఫలితంగా అభివృద్ధి పనులు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రెస్ కాలనీ నుండి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ బస్తీ దవాఖాన వరకు ఒక కిలోమీటరు కూడా లేని రహదారికి కోటి రూపాయలకు పైగా ఖర్చు చేస్తూ పనులు చేపడుతున్నారని, కానీ అరవై అవ బ్లాక్ దాటిన తర్వాత ప్రజలు బురద, గుంతలు, మురుగునీటిలో నడవాల్సిన పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.




అక్కడ పాములు, తేళ్లు సంచరిస్తున్నా అధికారులు స్పందించడం లేదని అన్నారు.ప్రజలు చెల్లించే పన్నులతో పాటు ప్రభుత్వం, వంటి సంస్థల ద్వారా వస్తున్న అభివృద్ధి నిధులను పారదర్శకంగా వినియోగించి పట్టణ అభివృద్ధి చేపట్టాలని డిమాండ్ చేశారు. చివరగా,మెదక్ మున్సిపల్ కమిషనర్ వెంటనే ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అందుబాటులో ఉండాలని, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, తక్షణమే పరిష్కరించాలని తెలంగాణ రక్షణశేన (టీఆర్ఎస్ పార్టీ) తరఫున బట్టి అజయ్ గారు ప్రభుత్వాన్ని, జిల్లా యంత్రాంగాన్ని మరియు మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. మీరు ప్రెస్ నోట్ చివర జోడించడానికి అనువైన పేరాగ్రాఫ్ ఇది.ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణశేన (టీఆర్ఎస్ పార్టీ) సీనియర్ నాయకులు లిఇప్పా రమేష్ మెదక్ టౌన్ ఇన్‌చార్జ్ లికేవల్ నందకుమార్ భాను చౌదరి నవీర్ సయ్యద్ ఇమ్రోజ్ తెలంగాణ రక్షణశేన (టీఆర్ఎస్ పార్టీ) అభిమానులు, కార్యకర్తలు నాయకులు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొని, మెదక్ పట్టణ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పార్టీ చేపడుతున్న ఉద్యమానికి తమ పూర్తి మద్దతు ప్రకటించారు.

# రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదలపై సీఎస్ సంజయ్ జాజు,రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్,ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు జిల్లాల్లో అతి భారీ నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయని, ఈ వర్షాలు వరదలపై ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధికారులంతా వారి వారి కేంద్ర కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.అన్ని జిల్లాల్లో కంట్రోల్ రూమ్ లు 24 గంటలు పని చేయాలని అన్నారు. జిల్లాల వారిగా కురిసిన వర్షాలు,డ్యాం లలో చేరిన నీరు, దెబ్బతిన్న,రోడ్లు వంతెనలు,చేపట్టిన సహాయ చర్యల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగినట్లు సమాచారం అందితే




తక్షణమే స్పందించాలని వివరించారు. గ్రామీణ స్థాయిలో ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు టామ్ టామ్ చేయాలన్నారు. పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని,వైద్యారోగ్య శాఖా అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు,కుంటలు,నదుల పరిసర ప్రాంతాలలోనికి పశుకాపరులు, మత్స్యకారులు, ఇతరులు ఎవరు వెళ్లకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి సి.వి.ఆనంద్ మాట్లాడుతూ భారీ వర్షాలు వరదల వల్ల ప్రజలు ఎవరికి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేస్తుందని వివరించారు. పోలీసు శాఖ తరపున అవసరమైన




సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టరేట్లోని సమావేశం మందిరం నుంచి ఈ వీసీలో కలెక్టర్ ప్రతిమా సింగ్, మాట్లాడుతూ ఆస్తి,నష్టం ప్రాణ నష్టం జరగకుండా చూడాలని , గ్రామాల్లో, మున్సిపాలిటీల్లో వర్షం నీరు నిలవకుండా చూడాలని,విద్యుత్ స్తంభాలు తాకవద్దని,పశువులను సురక్ష ప్రాంతాల్లో ఉంచాలని, పురాతన భవనాలలో నివసిస్తున్న వారెవరైనా ఉంటే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ ఓ అంబ దాస్ రాజేశ్వర్,జిల్లా అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంరక్షణ.. పరిశుభ్రతే లక్ష్యం

- ఎత్తోండక్యాంప్ గ్రామ సభలో కీలక తీర్మానాలు

**కోటగిరి, జూలై 30 (జనసంఘర్షణ):**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిధిలోని ఎత్తోండక్యాంప్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గైని వీరమని అర్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో మహిళల గ్రామసభ, బాలల గ్రామసభతో పాటు జలసిరి గ్రామసభ నిర్వహించి గ్రామాభివృద్ధి, నీటి సంరక్షణ, పారిశుద్ధ్యంపై పలు కీలక తీర్మానాలు చేశారు. ప్రతి నీటి చుక్కను కాపాడాలికలెక్టర్ ఆదేశాల మేరకు బఎత్తోండక్యాంప్ గ్రామంలోని ప్రతి ఇంటిలో నీటిని పొదుపుగా వినియోగించాలని, నీటిని వృథా చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామసభ తీర్మానించింది. నీటిని డబ్బులా విలువైనదిగా భావించి ప్రతి చుక్కను సంరక్షించాల్సిన అవసరం ఉందని సభ్యులు పేర్కొన్నారు.

**ఇంటింటా ఇంకుడు గుంతలు.. పంట, ఊట కుంటలు**

భూగర్భ జలాలను పెంపొందించేందుకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నిర్ణయించారు. వ్యవసాయ భూముల్లో పంట కుంటలు, గ్రామంలో ఊట కుంటలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని ఒడిసిపట్టాలని తీర్మానించారు. నీటి సంరక్షణలో డ్వాక్రా మహిళలు చురుకుగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

**బాల్య వివాహాలకు నో:.....**

గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలని, ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే చట్టప్రకారం చర్యలు తీసుకునేలా గ్రామపంచాయతీ తీర్మానం చేసింది. పిల్లల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సభలో సూచించారు.

**పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి**

ప్రతి కుటుంబం వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకుని వినియోగించాలని గ్రామసభ నిర్ణయించింది. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేస్తే రూ.5 వేల జరిమానా విధించేలా తీర్మానం చేశారు. పరిశుభ్రమైన గ్రామం కోసం ప్రజలందరూ సహకరించాలని కోరారు.. అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం గ్రామస్తులు పేర్కొన్నారు



# రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి ఆందోళన పడుతున్న ప్రజలు

**రుద్రూర్:జులై 30( జన సంఘర్షణ)**



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రం అంబం ఆ ర్ గ్రామం రెండు రోజులు నుంచి కురుస్తున్న వర్షానికి అంబం గ్రామంలో నివాసం ఉంటున్న ఈ భారీ వర్షానికి ఇండ్లు కూలి పోయేటట్టు ఉన్న వాటిని గుర్తించి గ్రామపంచాయతీ పాలకవర్గం వారికి ఖాళీగా ఉన్న అంగన్వాడి సెంటర్ లో ఉంచడం జరిగినది. గుండ్ల గంగారం ఎర్రోళ్ల నరసవ్వ, పిర్మక్కి శంకర్ జంగం ప్రభాకర్ మీరు ఇంటిని పరిశీలించి పాలకవర్గ సభ్యులు అంగన్వాడి సెంటర్లో ఉంచడం జరిగినది. సర్పంచ్ కుర్లెపు గంగాధర్, ఉప సర్పంచ్ సాయిప్రసాద్, వార్డు సభ్యులు బడి రాము, గ్రామ పెద్దలు శానం గంగాధర్ సంచు పవన్ ఉన్న పోశెట్టి గౌరాజీ నవీన్ తదితరులు ఉన్నారు.

# జీవితం ఒక అమూల్యమైన వరం

- జీవించడం ఒక కళ. ఆ కళను అర్థం చేసుకున్నవాడు సుఖంగా జీవిస్తాడు.
- అర్థం చేసుకోలేనివాడు జీవితంలో దారి తప్పిపోతాడు.
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగి రాములు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ)**



అనంతమైన కాలప్రవాహంలో మనిషి జీవితం క్షణభంగురం. ఈ సత్యం తెలిసినా మనిషి నిత్యం ఏదో ఒక దాని కోసం పరుగులు తీస్తూనే ఉంటాడు. జీవితం ఒక అమూల్యమైన గ్రంథం. దానిని అర్థం చేసుకుని చదివినవాడే నిజమైన విజేత. మనం పుడితే తల్లి సంతోషపడాలి,పెరిగితే తండ్రి గర్వపడాలి,బతికితే సమాజం గౌరవించాలి,మరణిస్తే శత్రువు కూడా కంటతడి పెట్టాలి.అదే సార్థకమైన జీవితం. మనిషి గెలవచ్చు కానీ గర్వించకూడదు. భయపడవచ్చు కానీ పారిపోకూడదు. ఓడిపోవచ్చు కానీ కుంగిపోకూడదు. జీవితంలో సుఖదుఃఖాలు సహజం.వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ, పదిమందికి ఉపయోగపడేలా జీవిస్తే బతుకంతా ఒక మధురమైన పాటలా సాగిపోతుంది. అందుకే మనం బ్రతుకుదాం, బ్రతికి పోరాడుదాం. భారత్ మాతాకీ జై!

# వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్ల పరిశీలన

- అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలిస్తాం: సర్పంచ్ సునీత
- వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి....

**రుద్రూర్, జూలై 30 (జనసంఘర్షణ):**



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లను పరిశీలించారు. వర్షాలకు ఇళ్ల గోడలు బలహీనంగా మారి ప్రమాదం జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ.. ప్రమాదకరంగా ఉన్న ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే ఆయా కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ విషయాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సమన్వయం చేస్తామని చెప్పారు. వర్షాలు అధికంగా కురిసే సమయంలో ప్రజలు శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు. ఈ పరిశీలనలో ఉప సర్పంచ్ షేక్ నిసార్, గ్రామపంచాయతీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇళ్లను ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

**కోటగిరి, జూలై 30 (జనసంఘర్షణ):**





నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గత మూడు నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామ సర్పంచ్ పూప్పల గంగారం ముందస్తు చర్యలు చేపట్టారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలను గుర్తించి, వారి ఇళ్లను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వర్షాలు మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉండటం ప్రమాదకరమని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ సూచించారు. ప్రాణ రక్షణే ప్రధాన లక్ష్యంగా భావించి, అవసరమైన సమయంలో ఇళ్లను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా, వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచ్ పూప్పల గంగారం కోరారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించడం ఇతర గ్రామాలకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూప్పల గంగారం, గ్రామ కార్యదర్శి జగదీష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ప్రథమ లక్ష్యం

- **మురుగు కాలువలను దగ్గరుండి శుభ్రం చేయిస్తున్న ఎత్తోండ సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్**



కోటగిరి/, జూలై 30/ (జనసంఘర్షణ): నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం ఎత్తోండ గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో మురుగు కాలువల్లో మట్టి, చెత్త పేరుకుపోయి మురికి నీరు నిలిచిపోయింది. దీంతో దోమల వ్యాప్తి పెరిగి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రామస్థులు సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయించే పనులను ప్రారంభించారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టి, చెత్తను తొలగిస్తూ పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేశారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

**ప్రజల సమస్యే.. తన సమస్యగా:...**

గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకున్న వెంటనే స్పందిస్తూ, పరిష్కారం కోసం చర్యలు చేపట్టడం సర్పంచ్ శ్వేతా సూర్యకాంత్ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోంది. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతిరోజూ అందుబాటులో ఉంటున్న సర్పంచ్‌ను గ్రామస్థులు అభినందిస్తున్నారు.

**ఇతర గ్రామాలకు ఆదర్శంగా పారిశుద్ధ్య చర్యలు:...**

వర్షాకాలంలో మురుగు కాలువలను నిర్లక్ష్యం చేస్తే దోమలు, అంటువ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉండటంతో ముందస్తుగా కాలువలను శుభ్రం చేయించడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేసే ప్రతి సర్పంచ్‌కు ఎత్తోండ గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య చర్యలు ఆదర్శంగా నిలుస్తాయని వారు తెలిపారు.

# వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **బోధన్ నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ విజ్ఞప్తి...**




బోధన్/జూలై 30/(జన సంఘర్షణ) బోధన్: రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బోధన్ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ విజ్ఞప్తి చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దని, వర్షాల సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నారుల విషయంలో తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. భారీ వర్షాల సమయంలో విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగిపడే ప్రమాదం ఉందని, గతంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా, విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలు, చెట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రజల భద్రతే ముఖ్యమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటూ కుటుంబ సభ్యులను కూడా అప్రమత్తం చేయాలని మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ కోరారు. భారీ వర్షాల సమయంలో ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో సంబంధిత అధికారులకు సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# కారేపల్లి పెట్రోల్ బంకుల్లో దోపిడీ రాజ్యమా..?

- **నార్మల్ లేదంటూ 'పవర్ పెట్రోల్' బలవంతం..!**
- **అధిక ధరలతో వాహనదారులపై అదనపు భారం..**
- **ఆకస్మిక తనిఖీలకు ప్రజల డిమాండ్**

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్






కారేపల్లి ప్రాంతంలోని కొన్ని పెట్రోల్ బంకుల్లో వినియోగదారులను ఇబ్బందులకు గురిచేస్తున్న వ్యవహారంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "నార్మల్ పెట్రోల్ లేదు" అని చెప్పి, తప్పనిసరిగా "పవర్ పెట్రోల్" మాత్రమే విక్రయిస్తూ అధిక ధరలు వసూలు చేస్తున్నారని పలువురు వాహనదారులు ఆరోపిస్తున్నారు. నిజంగా నార్మల్ పెట్రోల్ నిల్వలు లేవా? లేక అధిక లాభాల కోసం కావాలనే వినియోగదారులను ఖరీదైన ఇంధనం కొనుగోలు చేసేలా చేస్తున్నారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోస్తున్నది నిజంగానే పవర్ పెట్రోలా? లేక పేరు మార్చి అధిక ధరలు వసూలు చేస్తున్నారా? అనే సందేహాలకు అధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే పెరుగుతున్న ఇంధన ధరలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, నార్మల్ పెట్రోల్ అందుబాటులో లేదనే కారణంతో అదనపు భారం మోపడం సమంజసం కాదని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వినియోగదారుల హక్కులను పరిరక్షించాల్సిన సంబంధిత శాఖలు ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు. చమురు సంస్థలు, లీగల్ మెట్రాలజీ శాఖ, పౌర సరఫరాల శాఖ అధికారులు కారేపల్లి ప్రాంతంలోని పెట్రోల్ బంకులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, నార్మల్ పెట్రోల్ నిల్వలు, విక్రయ విధానం, ధరల వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# విద్యుత్ ఘాతంతో రెండు ఆవులు మృతి

- **అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆందోళన..**
- **విద్యుత్ స్తంభాల వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని డిమాండ్....**

కోటగిరి, జూలై 30 (జనసంఘర్షణ): విద్యుత్ ఘాతానికి గురై రెండు పాడి ఆవులు మృతి చెందిన విషాద ఘటన నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సుద్దులం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గోపు బంగారి గురువారం తన పాడి ఆవులను మేతకు తీసుకెళ్తుండగా గ్రామ శివారులో ఈ ప్రమాదం జరిగింది. గ్రామ శివారులో రోడ్డుకు ఆనుకుని ఉన్న సింగిల్ ఫేజ్ డీటీఆర్ (ట్రాన్స్‌ఫార్మర్) వద్ద విద్యుత్ లీకేజీ కారణంగా కరెంట్ షాక్ తగలడంతో రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతి చెందిన ఆవుల విలువ సుమారు రూ. 1.50 లక్షలు... ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో విద్యుత్ పరికరాల చుట్టుపక్కల నీరు నిలిచే పరిస్థితి నెలకొంది. దీనికి తోడు ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉండటంతో ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు.

**అధికారులకు గ్రామస్తుల హెచ్చరిక:..**

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు, విద్యుత్ తీగల వద్ద ఎక్కడైనా లీకేజీలు, ప్రమాదకర పరిస్థితులు ఉంటే వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను కోరుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో విద్యుత్ పరికరాల వద్ద భద్రతా చర్యలు, హెచ్చరిక బోర్డులు, రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒకవైపు రైతులు, పశుపోషకులు పాడి పశువులను నమ్ముకుని జీవనం సాగిస్తుండగా, ఇలాంటి విద్యుత్ ప్రమాదాల కారణంగా మూగజీవాలు మృతి చెందడం తీవ్ర ఆవేదన కలిగిస్తోందని గ్రామస్తులు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం



కాకుండా అధికారులు తక్షణమే గ్రామాల్లోని విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు. మూగజీవాల ప్రాణాలకు, ప్రజల భద్రతకు విద్యుత్ శాఖ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

# మీడియాపై ఎందుకు వివక్ష


- **మీడియాపై ఆంక్షలు ఎందుకు కౌన్సిల్ లో ప్రియాంబుల్ పై జరుగుతున్న చర్చకు మీడియాకు దూరం పెట్టడంపై మతలబు ఏమిటి.**

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30 (జన సంఘర్షణ) గురువారం జరిగిన మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి మీడియాను అనుమతించకపోవడం, జూన్ నెల సమావేశానికి అనుమతించిన కూడా సాక్షాత్తు మున్సిపల్ చైర్ పర్సన్ మీడియా మిత్రులు ఫోటోలు, వీడియోలు, తీయవద్దని అవమానించి ఆదేశాలు ఇవ్వడం దీని వెనుక అంతర్యం ఏమిటి ? మీడియాకు గురువారం జరిగిన సర్వసభ్య సమావేశానికి అనుమతించకపోవడం వెనుక కారణాలు మున్సిపల్ చైర్మన్ గారు, మున్సిపల్ కమిషనర్ గారు సమాధానం చెప్పాలి, సర్వసభ్య సమావేశంలో ప్రతి విషయం ప్రియాంబుల్ పై జరుగుతున్న చర్చలను ఉన్నది ఉన్నట్లు మీడియా లో కథనాలు ప్రచురితం అవుతాయనే భావనతోనే మున్సిపల్ సర్వసభ్య సమావేశానికి అనుమతి నిరాకరించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. మీడియా మిత్రులు అందరూ గమనించాలి.




# గుగులోత్ బుజ్జికి ఘన నివాళి

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్



ఈ రోజు అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని తులిస్య తండాలో అనారోగ్యంతో మృతి చెందిన కీర్తిశేషులు గుగులోత్ బుజ్జి భౌతిక కాయానికి అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ దండు ప్రవీణ్, వార్డ్ సభ్యురాలు జర్పుల శాలి, ఎంఎల్ఏ రాందాస్ నాయక్ అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ అంత్యక్రియల నిమిత్తం 5,000/- ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే గౌరవ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, దశదిన కార్యక్రమానికి 100 కిలోల బియ్యాన్ని అందజేస్తానని ఎంఎల్ఏ రాందాస్ నాయక్ అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొని కీర్తిశేషులు గుగులోత్ బుజ్జికి ఘనంగా నివాళులర్పించారు.

# ఎంఆర్‌పీకి మించి వసూళ్లు..? కారేపల్లి వైన్ షాపులపై ఎక్సైజ్ శాఖ మౌనమెందుకు?

- **క్వార్టర్‌కు రూ.15-20 అదనపు వసూళ్ల ఆరోపణలు.**
- **41 గ్రామాల ప్రజలు విచారణకు డిమాండ్**

సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్

కారేపల్లి మండల కేంద్రంలోని లైసెన్స్ పొందిన వైన్ షాపుల్లో గరిష్ఠ చిల్లర ధర (ఎంఆర్‌పీ) కంటే ఒక్కో క్వార్టర్ మద్యం సీసాపై రూ. 15 నుంచి రూ. 20 వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు చాలాకాలంగా ఉన్నప్పటికీ సంబంధిత ఎక్సైజ్ శాఖ నుంచి ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ వైన్ షాపులపై ఆధారపడిన సుమారు 41 గ్రామాల ప్రజలు, ముఖ్యంగా రోజువారీ కూలీలు, కార్మికులు, సామాన్య కుటుంబాలకు చెందిన వినియోగదారులు అధిక ధరల భారాన్ని మోయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొద్దంతా శ్రమించి సంపాదించిన డబ్బులో ప్రతి రూపాయికి విలువ ఉన్నప్పుడు, ఎంఆర్‌పీ కంటే ఎక్కువ చెల్లించాల్సిన పరిస్థితి ఎందుకు రావాలని ప్రశ్నిస్తున్నారు. ఎంఆర్‌పీ అమలు చేయాల్సిన బాధ్యత ఎవరిది? వినియోగదారుల హక్కులను కాపాడాల్సిన ఎక్సైజ్ శాఖ తనిఖీలు ఎక్కడ? కారేపల్లిలో జరుగుతున్నాయని చెబుతున్న ఈ ఆరోపణలపై ప్రత్యేక తనిఖీలు ఎందుకు నిర్వహించడం లేదు? ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులను ఎందుకు పరిశీలించడం లేదు? అంటూ స్థానికులు నిలదీస్తున్నారు. ఆరోపణలు అవాస్తవమైతే ప్రజలకు స్పష్టత ఇవ్వాలని, నిజమైతే నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కారేపల్లి వైన్ షాపుల్లో జరుగుతున్న విక్రయాలపై జిల్లా ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను ప్రజల




ముందుంచాలని 41 గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "సామాన్యుడి చెమటతో సంపాదించిన ప్రతి రూపాయి విలువైనదే. ఆ రూపాయిని కాపాడటం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ స్పందిస్తుందా... లేక మౌనంగానే ఉంటుందా?" అనే ప్రశ్న స్థానిక ప్రజల నుంచి వినిపిస్తోంది.

# మంజీరా నదికి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు

- **చెక్‌డ్యామ్ ఫలితాలు రైతులకు కనిపిస్తున్నాయి**

బీర్కూర్, జూలై 30 (జన సంఘర్షణ): బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వానాకాలం ప్రారంభమై రెండు నెలలు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు లేక ఆందోళన చెందిన అన్నదాతలకు గత పక్షం రోజులుగా కురుస్తున్న వర్షాలు ఉపశమనం కలిగిస్తున్నాయి. భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని మంజీరా, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బీర్కూర్ మండల పరిధిలో ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరా నదిని గురువారం ఉదయం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. అనంతరం మంజీరా నదికి పసుపు, కుంకుమ, పూలు సమర్పించి కొబ్బరికాయ కొట్టి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**చెక్‌డ్యామ్ వద్ద జలకళ.....**

నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయకముందే ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వాగులు, వంకలు మంజీరా నదిలో కలవడంతో ప్రస్తుతం నది ఉధృతంగా ప్రవహిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. శాసనసభాపతి హోదాలో ఉన్న సమయంలో బీర్కూర్ మంజీరా నదిపై సుమారు 1,500 మీటర్ల పొడవైన చెక్‌డ్యామ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు పోచారం శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ప్రస్తుతం చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న సమయంలో నదిలో భారీగా నీరు ప్రవహించడంతో చెక్‌డ్యామ్ వద్ద జలకళ సంతరించుకోవడాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. చెక్‌డ్యామ్‌పై నుంచి సుమారు నాలుగు మీటర్ల ఎత్తు నుంచి నీరు పొంగిపొర్లుతున్న దృశ్యాలు ఆకట్టుకున్నాయి. ఈ చెక్‌డ్యామ్ నిర్మాణం వల్ల మంజీరా పరివాహక ప్రాంత రైతులకు ప్రయోజనం చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

**భూగర్భ జలాలు పెరిగే అవకాశం....**

అత్యధిక వర్షాలు కురిసిన సమయంలో మంజీరా నది నుంచి నీరు దిగువకు ప్రవహించిన అనంతరం చెక్‌డ్యామ్ వద్ద సుమారు నాలుగు మీటర్ల ఎత్తులో, దాదాపు రెండు కిలోమీటర్ల మేర నీరు నిల్వ ఉండే అవకాశం ఉందని పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దీనివల్ల పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగి బోర్లలో నీటి లభ్యత మెరుగుపడుతుందని చెప్పారు. చెక్‌డ్యామ్ వల్ల రైతులకు సాగునీటి భద్రతతో పాటు భూగర్భ జలాల పెంపునకు ఎంతో దోహదపడుతుందని





ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట యువజన నాయకుడు శశికాంత్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యామ రాములు, మాజీ ఎంపీపీ రఘు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మెదక్ పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం



**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30(జన సంఘర్షణ)**
మెదక్ పురపాలక సంఘ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు అధ్యక్షతన కార్యాలయంలోని మీటింగ్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గౌరవ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ గార్లు, సభ్యులు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీకి చెందిన గౌరవ కౌన్సిలర్ అన్ని వాటితో సమానంగా వారి వార్డులలో కూడా అభివృద్ధి పనులు చేపట్టాలని మాట్లాడడం జరిగింది. 5వ వార్డు కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు మాట్లాడుతూ ఐదవ వార్డులో గల బీసీ హాస్టల్లో విద్యార్థులు హాస్టల్ నుండి తరగతి గదులకు వెళ్లేటప్పుడు వర్షాల వలన దారి సరిగ్గా లేనందున ఇబ్బంది పడుతున్నారని అక్కడ మొరం వేయించ గలరని, వార్డులో కుక్కల సమస్య గురించి దోమలను నివారించుటకు ప్రతి వార్డులో ఫాగింగ్ చేయుటకు కోరినారు. గౌరవ 7వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి శంసున్నిసా బేగం గారు మాట్లాడుతూ వారు ప్రతిపాదించిన స్థలంలో 1 ఫ్లుజా మోటర్ బిగించుటకు కోరినారు. 2వ వార్డు కౌన్సిలర్ నర్సింలు మాట్లాడుతూ మున్సిపల్ వాటర్ సప్లై సిబ్బంది నేటి సరఫరా మెయింటెనెన్స్ గురించి వెంటనే స్పందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. 8వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి మాయ గంగమని, మాట్లాడుతూ రామాలయం గుడి ముందర ప్రజల సౌకర్యార్థం స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయుటకు, వార్డులో మహిళ కమ్యూనిటీ హాల్ అసంపూర్తిగా కలదని దానిని పూర్తిచేయడం కొరకు కోరినారు. 26వ వార్డు కౌన్సిలర్ దీపక్ కుమార్ మాట్లాడుతూ వార్డులో గల విద్యార్థి డిగ్రీ కాలేజ్ యొక్క ప్రాపర్టీ టాక్స్ ఎక్కువ కలదని మరల రివిజన్ చేయవలసిందిగా కోరునారు. 9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ మహమ్మద్ మాట్లాడుతూ వార్డులో కల్వర్టు నిర్మాణం గురించి ఎజెండాలో పొందుపరిచినందుకు కృతజ్ఞతలు తెలిపినారు. మరియు వార్డులో గల 50 ఫీట్ల రోడ్డు గుంతలుగా ఉండటం వలన అక్కడ గల స్కూల్ మరియు కాలేజీ విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఇట్టి విషయమై చర్య తీసుకోవాల్సిందిగా కోరినారు. 22వ వార్డు కౌన్సిలర్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి ఇంటిలో గల రెండు మంచినీటి సరఫరా ట్యాప్ కనెక్షన్లకు బదులుగా ఒకటే కొత్త నల్ల కనెక్షన్ ఉంచి పాత నల్ల కనెక్షన్ లను ఎటువంటి ఫీజును వసూలు చేయకుండా డిస్కనెక్షన్ చేయుటకు ఇట్టి అంశమును కౌన్సిల్లో తీర్మానించుటకు కోరినారు. అలాగే ఇందిరమ్మ చీరలను అర్హులైన వారికి ఆగస్టు 15వ తేదీలోగా పంచవలసిందిగా కోరినారు. 27వ వార్డు కౌన్సిలర్ అస్తరగల్ల పల్లెరాణీ మాట్లాడుతూ పటేల్ కుంటలో గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను డిస్మెంటల్ చేసి కొత్తగా నిర్మాణం చేసి బహిరంగ వేళము చేపట్టవలసిందిగా కోరినారు. గౌరవ 13వ వార్డు కౌన్సిలర్ శ్రీమతి. చెదల్ సంధ్య గారు మాట్లాడుతూ వార్డులోని వడ్డెర కాలనీలో రోడ్లు మరియు మురికి కాలువలు సరిగా లేవని ఇట్టి విషయమై తగిన చర్యలు చేపట్టుటకు కోరినారు 11వ వార్డు కౌన్సిలర్ నస్రిన్ బేగం మాట్లాడుతూ వార్డులో తడి పొడి చెత్త మున్సిపల్ వాహనానికి ఇవ్వడం లేదని, అందరూ చెత్తను మున్సిపల్ వాహనానికి ఇచ్చేలా పర్యవేక్షణ చేయగలరని కోరినారు. 12వ వార్డు కౌన్సిలర్ అనీస్ ఫాతిమా మాట్లాడుతూ వార్డులో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయుటకు కోరినారు. 29వ కౌన్సిలర్ బట్టి ఉదయ మాట్లాడుతూ శానిటేషన్ టాక్టర్ రిపేర్ అయినా గాని వార్డుకు పంపక వార్డు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలియజేసినారు. 23వ వార్డు కౌన్సిలర్ శృతి మాట్లాడుతూ వార్డులో పనులు చేపట్టేటప్పుడు వారికి సమాచారం తెలియజేయగలరు తెలిపినారు. 18వ వార్డు కౌన్సిలర్ శశాంక్ మాట్లాడుతూ మోటర్ రిపేర్ పనులు తొందరగా చేపట్టుటకు కోరినారు. 19వ వార్డు కౌన్సిలర్ గంట సంపత్ మాట్లాడుతూ వార్డులు అక్కడక్కడ మొరం వేయించుటకు పట్టణంలో గల డబల్ ట్యాప్ కనెక్షన్లు తొలగించుటకు కోరినారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు మాట్లాడుతూ పట్టణంలో గల వీధి కుక్కల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని వాటిని పట్టణంలో గల ఏ బి సీ అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ కు తరలించి వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయించడం జరుగుతుందని తెలిపినారు. అలాగే వార్డు నెంబర్ 29 లో మురికి కాలువ సమస్య కలదని దృష్టికి వచ్చినందున అక్కడికి వెళ్లి మురికి కాలువ సమస్యను పరిష్కరించడం జరిగింది. జూనియర్ కాలేజ్ వద్ద పాలిటెక్నిక్ కాలేజ్ వద్ద విద్యార్థులు వర్షపు నీరు నిలువ కారణంగా ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించడం జరిగింది. తడి, పొడి, హానికర మరియు స్పెషల్ కేర్ చెత్తను మున్సిపల్ వాహనానికి ప్రతి ఇంటి వారు ఇచ్చే విధంగా ఎవరో కౌన్సిలర్లు కూడా గమనించి ఇట్టి విషయంలో సహకరించగలరని కోరినారు. పట్టణంలో మంచినీటి సమస్య ఉన్న యెడల వెంటనే స్పందించి అట్టి సమస్యను పరిష్కరించవలసిందిగా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారిని ఆదేశించడం జరిగింది. అంతేకాకుండా కౌన్సిలర్లు కోరిన అన్ని సమస్యలను పరిష్కరించవలసిందిగా సంబంధిత అన్ని విభాగాల సిబ్బందికి చైర్ పర్సన్ ఆదేశాలు జారీ చేసినారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేపట్టబడతాయని శాసనసభ్యుడు డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావుతో మాట్లాడి వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టేలా తగిన చర్యలు తీసుకుంటామని అలాగే ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకుండా మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ప్రతి ఇంటి నుండి తడి పొడి చెత్త సేకరించాలని మరి ఇతర శానిటేషన్ సంబంధించిన పనులు ఎప్పటికప్పుడు పూర్తిచేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించినారు. పట్టణంలో మంచినీరు సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అలాగే కౌన్సిలర్లు కోరిన విధంగా డబుల్ ట్యాప్ కనెక్షన్లలో ఒకదానిని తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

# 9వవార్డునెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టాలి

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30(జన సంఘర్షణ)**



మెదక్ పట్టణ ములోని 9వార్డులో సమస్యలపై అధికారాలను నిలదిశారు. మున్సిపల్ సమావేశంలో మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో 9వ వార్డు కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ మాట్లాడరు. వార్డులోని రోడ్డు సంవత్సరాలుగా గుంతల మయంగా వుందని రోడ్డు పై పాద చారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్ట్రీట్ లైట్స్ పనిచేయకపోవడం శానిటేషన్ నిర్వహణలో లోపాలు ఇంటింటికీ చెత్త సేకరణ సక్రమంగా జరగకపోవడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అలాగే కుక్కల బెడద తీవ్రంగా పెరిగి చిన్నారులు కుక్కకాటుకు గురవుతున్నారని అన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మెదక్ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నిధులు తీసుకొచ్చినప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. ప్రజలకు ఉపయోగపడే అన్ని పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, 9వ వార్డుకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని అధికారులను కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ కోరారు.

# వర్షపు నీటి నిల్వకు చెక్..

◆ **భాగ్యనగర్ తండాలో సర్పంచ్ భానోత్ హీరోలాల్ ప్రత్యేక చర్యలు**

**సింగరేణి ప్రతినిధి: (జన సంఘర్షణ) న్యూస్**



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సింగరేణి మండలం పరిధిలోని భాగ్యనగర్ తండాలో వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సర్పంచ్ భానోత్ హీరోలాల్ స్వయంగా గ్రామంలోని ప్రధాన వీధులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను పరిశీలిస్తూ జీపీ కార్మికులతో కలిసి డ్రైనేజీలను శుభ్రం చేయించి, వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఎమ్మెల్యే అనుచరుడు గుగులోత్ భీముడు పనులను పరిశీలించి సర్పంచ్ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను అభినందించారు. గ్రామ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, జీపీ కార్మికులు పాల్గొని పారిశుద్ధ్య పనులు, నీటి పారుదల ఏర్పాట్లలో సహకరించారు. వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే గ్రామ పంచాయతీకి సమాచారం అందించాలని సర్పంచ్ భానోత్ హీరోలాల్ సూచించారు. వర్షాల సమయంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్న సర్పంచ్ భానోత్ హీరోలాల్ సేవలను గ్రామస్తులు ప్రశంసిస్తున్నారు.

# శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో హుండీ లెక్కింపు

◆ **రూ.1,39,192 ఆదాయం....**

**బోధన్,/ జూలై 30 /(జన సంఘర్షణ):**



బోధన్ పట్టణంలోని శ్రీ ఏకచక్రేశ్వర శివాలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సుజాత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది మరియు భక్తుల సమక్షంలో హుండీలను తెరిచి పారదర్శకంగా లెక్కింపు చేపట్టారు. ఈ హుండీ లెక్కింపులో రూ.1,39,192 నగదు ఆదాయం లభించినట్లు...ఆలయ అధికారులు తెలిపారు. భక్తులు సమర్పించిన కానుకలను ఆలయ అభివృద్ధి, నిర్వహణకు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమానికి సహకరించిన ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, అర్చకులు, సిబ్బంది మరియు భక్తులకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రాములు, చైర్మన్ లక్ష్మణ్ పటేల్, ఏ. శంకర్, మౌనిక, సుధాకర్, ఆలయ ప్రధాన అర్చకుడు పూజారి మహేష్ పాఠక్, ఆలయ సిబ్బంది, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల నేపథ్యంలో అధికారుల కీలక నిర్ణయం..

◆ **కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు**
◆ **నిజామాబాద్ జిల్లాలో ఏకధాటిగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో జిల్లా అదనపు కలెక్టర్ కీలక నిర్ణయం తీసుకున్నారు.**
◆ **కంట్రోల్ రూం ద్వారా సమీక్ష...."**

**నిజామాబాద్ ప్రతినిధి/జూలై 30/(జన సంఘర్షణ)**



ఈ సందర్భంగా వర్షాలపై పూర్తి సమాచారాన్ని కంట్రోల్ రూం ద్వారా సమీక్షిస్తామని అదనపు కలెక్టర్ భుజంగరావు పేర్కొన్నారు. భారీ వర్ష సూచనల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలని క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచారం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని కంట్రోల్ రూమ్ సిబ్బందికి సూచించారు.

**అదుపులోనే జిల్లాలో పరిస్థితి......**

జిల్లాలో ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ఎలాంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా యంత్రాంగం అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు. వర్షాల వల్ల జిల్లాలో ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, కలెక్టరేట్లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 - 220183 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు...

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి నూతన కార్యవర్గ సభ్యుల సమావేశం

◆ **జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తాం**
◆ **ఎర్ర యాకయ్య.**

**హైదరాబాద్ సిటీ, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు , జూలై 30 (జన సంఘర్షణ):**





శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ ప్రాంతంలోనీ వడ్డేపల్లి కమలమ్మ భవనంలో నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజెఎఫ్ కూకట్పల్లి అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం, జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్, ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్ సంబంధించిన అంశాలపైన నూతనంగా ఎన్నికైన కార్యవర్గం కృషి చేస్తుందని అన్నారు. జర్నలిస్టులు వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా అనారోగ్యానికి గురవడమే కాకుండా కొంతమంది జర్నలిస్టులు మృతి చెందిన సంఘటనలు కూడా ఇటీవల చోటు చేసుకున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టులు, వారి కుటుంబాల కోసం ఆరోగ్య భీమా, జీవిత బీమా సౌకర్యం కల్పించే అంశాన్ని ప్రథమ ప్రాధాన్యతగా గుర్తించి, ఆ దిశగా నూతన కార్యవర్గం కృషి చేస్తుందని మాట్లాడారు. అదేవిధంగా జిల్లా కార్యవర్గ సమావేశాలను క్రమం తప్పకుండా ప్రతీ నెల నిర్వహిస్తూ స్థానిక జర్నలిస్టుల సమస్యలను తెలుసుకునే ప్రయత్నం చేయాలన్నారు. అందరం కలిసికట్టుగా ఉండి జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతీ జర్నలిస్టులకు యూనియన్ నుండి గుర్తింపు కార్డులతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం, కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, మేడ్చల్ జిల్లా ఈసీ మెంబర్ కొండల్ రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ కూకట్పల్లి జనరల్ సెక్రటరీ నాగుల అంజిబాబు, ఈసీ మెంబర్స్ సుజాత, నవీన్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మా శెట్టి గణేష్ సెట్ జన్మదిన వేడుకలు

◆ **తేల రవి అన్న యువసేన ఆధ్వర్యంలో సందడిగా వేడుకలు**

**కోటగిరి,/జూలై 30/ (జనసంఘర్షణ):**





కోటగిరి మండల కేంద్రంలో మా శెట్టి గణేష్ సెట్ జన్మదిన వేడుకలను తేల రవి అన్న యువసేన ఆధ్వర్యంలో ఘనంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు, స్నేహితులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ సెట్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. గణేష్ సెట్‌తో తమకున్న స్నేహానుబంధాన్ని గుర్తు చేసుకుంటూ పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువత అంతా కలిసికట్టుగా పాల్గొనడంతో వేడుకల ప్రాంగణం సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. తేల రవి అన్న యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం యువతలో స్నేహభావం, ఐక్యత, ఆత్మీయత, సేవా స్ఫూర్తి మరింత పెంపొందించేలా నిలిచింది. పరస్పరం సహకరించుకుంటూ, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత ముందుండాలని పలువురు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా యువసేన సభ్యులు మాట్లాడుతూ గణేష్ సెట్ ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవిస్తూ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. యువత అంతా ఒకే కుటుంబంలా కలిసికట్టుగా జరుపుకున్న ఈ జన్మదిన వేడుకలు స్నేహానికి, ఆత్మీయతకు, ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
శుక్రవారం
31 జులై 2026

# మారుతున్న కాలానికి అనుగుణంగా నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అభ్యసించిన తర్వాత విద్యార్థులను స్కిల్స్ వైపు షిఫ్ట్ చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం





హైదరాబాద్/జులై 30/(జన సంఘర్షణ)
మారుతున్న కాలానికి అనుగుణంగా నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అభ్యసించిన తర్వాత విద్యార్థులను స్కిల్స్ వైపు షిఫ్ట్ చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాబోవు తరాల భవిష్యత్తును మార్చేందుకు, విద్యా రంగంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పనిచేద్దామని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు."టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్ఛేంజ్" లో భాగంగా ఫిన్లాండ్, జర్మనీ దేశాల్లో విద్యా అధ్యయన పర్యటన పూర్తి చేసుకున్న ప్రతినిధులతో హైదరాబాద్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ దాశరథి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు ముఖాముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆ ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు. "12వ తరగతి వచ్చేసరికి మన విద్యార్థులకు ప్రపంచం పట్ల సంపూర్ణమైన అవగాహన ఉండాలి. వారిని ఆ విధంగా తీర్చిదిద్దడంలో ప్రధాన బాధ్యత అధ్యాపకులదే. ఉపాధ్యాయుల సమస్యలు మాకు వదిలేయండి. మీరు అడగకుండానే మీ సమస్యలను పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.." అని ఉపాధ్యాయ సంఘాలను కోరారు. "ప్రపంచ దేశాలు మనవైపు చేసేలా ప్రభుత్వ విద్యా సంస్థలను తీర్చిదిద్దుదాం. ఐదేళ్లు సమాజం కోసం, తరాల భవిష్యత్తును మార్చేందుకు ప్రతిజ్ఞ తీసుకోండి. దేశానికి ఆదర్శంగా తెలంగాణను తీర్చిదిద్దాలని లక్ష్యంగా పనిచేయండి. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంకా ఏం చేయాలో మీరే సూచనలివ్వండి. "వచ్చే విద్యా సంవత్సరానికి ఏం చేస్తే బాగుంటుందో డిసెంబరులోగా నివేదిక రూపొందించాలి. ప్రతీ మండలాన్ని ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేసి ప్రణాళిక సిద్ధం చేయండి. విద్యతోపాటు క్రమశిక్షణ ఉంటేనే జీవితంలో రాణిస్తారు. మీరు ఏది అడగాల్సిన పనిలేదు. మీ బదిలీలు, మీ ప్రమోషన్స్ మీ ఇంటికి పంపించాం. డీఎస్సీ ద్వారా 11 వేల ఉద్యోగాలను కేవలం 55 రోజుల్లో భర్తీ చేశాం. ఈ ప్రభుత్వం మీది. మీ కోసం పని చేస్తుంది. మీ సమస్యలను పరిష్కరించే పూచీ నాది. ఉపాధ్యాయ సంఘాలు పిల్లల సమస్యలపై ప్రభుత్వంతో కొట్లాడాలి. వచ్చే ఐదేళ్లలో ఈ విద్యా విధానాన్ని మారుస్తాం" అని పేర్కొన్నారు. "గడిచిన 25 ఏళ్లుగా అమెరికా వైపు చూశాం. చాలా నేర్చుకున్నాం. చాలా గుర్తింపు వచ్చింది. కానీ అమెరికా అంతగా గుర్తింపునిచ్చే దేశం కాదు. ఇప్పుడు మనం ఫోకస్‌ను షిఫ్ట్ చేయాలి. జర్మనీ, జపాన్, సౌత్ కొరియా, సింగపూర్, చైనా లాంటి దేశాలపైన దృష్టి సారించాలి. ఆ దేశాల్లో అనేక ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయి" అని చెప్పారు."వైట్ కాలర్ జాబ్స్‌ను రిప్లేస్ చేయాలంటే బ్లూ కాలర్ ఉద్యోగాలపై దృష్టి సారించాలి. విద్య, భాష ప్రావీణ్యం కమ్యునికేషన్‌కు ఉపయోగపడుతుంది. జర్మనీ, జపాన్, కొరియా లాంటి దేశాల్లో భాష కొంచెంగా తెలిసినా స్కిల్స్ ఉంటే లక్షలాది రూపాయల జీతాలతో ఉద్యోగాలు కల్పించడానికి ఆ దేశాలు ఎదురుచూస్తున్నాయి" అని వివరించారు. "ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డు, అసైన్డ్ భూములు.. ఇలాంటి సంక్షేమ పథకాల వల్ల జీవితంలో సమూలమైన మార్పులు వస్తాయని నేను ఆశించడం లేదు. అవన్నీ ప్రభుత్వం చేయాల్సిందే. చేస్తుంది. ప్రభుత్వ ఆదాయం పెంచాలి. పేదలకు పంచాలి అనేది మా ఆలోచనే. కానీ ప్రతి తరానికి ఇదే చేయాల్సిన పరిస్థితి. ఒక తరంలో నేను ఒక డాక్టర్‌ను, ఇంజనీర్‌ను తయారు చేస్తే భవిష్యత్ తరాల కోసం ప్రభుత్వం వైపు చూడకుండా, ఈ సమాజంలో వాళ్లను సొంత కాళ్ల మీద నిలబెట్టగలిగిన పరిస్థితి వస్తుంది. ఆ నిలబెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయుల దగ్గరనే ఉంది" అని చెప్పారు "విద్య రంగంపై బడ్జెట్‌లో దాదాపు 9 శాతం కేటాయించాం. తెలంగాణలో దాదాపు 27.50 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, ఒక్కో విద్యార్థిపై రూ. 1.08 లక్షలు ప్రభుత్వం ఖర్చుచేస్తోంది. ఇంత ఖర్చు చేస్తున్నప్పుడు ఆ పిల్లలకు ఎంత నాణ్యమైన విద్యను అందించాలన్నది ఉపాధ్యాయులు ఆలోచన చేయాలి" అని కోరారు.గడిచిన మూడేళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరిగాయి. ఈ విద్యా సంవత్సరం లక్షకు పైగా చేరారు. మీరు రెండేళ్లు కష్టపడితే దేశంలో 28వ స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు 18 స్థానానికి చేరింది. 2023 డిసెంబర్‌కు ముందు కూడా ఇప్పుడున్న ఉపాధ్యాయులే ఉన్నారు. 2014 నుంచి 2023 వరకు ప్రతి ఏడాది ఎందుకు ప్రభుత్వ స్కూళ్లలో చదివే పిల్లల సంఖ్య తగ్గింది? 2024 నుండి ఎందుకు పెరుగుతుంది? పొలిటికల్ ఎగ్జిక్యూటివ్స్ ఫోకస్ దేనిపైన ఉంటుందో యంత్రాంగం ఫోకస్ కూడా దానిపైనే ఉంటుంది" అని అన్నారు. "కొందరు విద్యా మంత్రి తప్పుకోవాలని, దిగిపోవాలని మాట్లాడుతున్నారు. టీమ్ లీడర్‌గా తాను విద్య మీద ఫోకస్ పెట్టాను. ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ప్రవేశపెట్టాం. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు బ్రేక్‌ఫాస్ట్ అమలు చేశాం. 14 ఏళ్లుగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లు లేకపోతే 23 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇవ్వడమే కాకుండా 30 వేల మందికి పైగా టీచర్లను బదిలీ చేశాం. ఇవన్ని చేసినందుకు దిగిపోవాలా" అని ప్రశ్నించారు.ఈ సమావేశానికి ముందు ఫిన్లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి వీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు తో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌లో వసూళ్ల ఆరోపణలు.. విచారణకు ఆదేశాలు

- కానిస్టేబుల్‌పై చర్యలకు సిఫారసు..
- చెక్‌పోస్ట్‌లో వ్యవహారాలపై అధికారుల బాధ్యత ఏంటి?

బిచ్కుంద, జూలై 30 (జన సంఘర్షణ):
అంతర్రాష్ట్ర సరిహద్దు ద్వారా మద్యం, గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన సలబత్‌పూర్ అబ్కారి చెక్‌పోస్ట్‌లో వసూళ్ల ఆరోపణలు వెలుగులోకి రావడం కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంపై అబ్కారి శాఖ అధికారులు ప్రాథమిక విచారణకు ఆదేశించి, శాఖాపరమైన పూర్తి స్థాయి విచారణ కొనసాగిస్తున్నట్లు సమాచారం. కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌లో ఇన్‌స్పెక్టర్లు, సబ్‌ఇన్‌స్పెక్టర్లు, కానిస్టేబుళ్లు 24 గంటల పాటు విధులు నిర్వహిస్తూ వాహనాలను తనిఖీ చేస్తుంటారు. ఈ క్రమంలో ఈ నెల 29న రాజస్థాన్ నుంచి వచ్చిన ఓ ట్రక్కును చెక్‌పోస్ట్ దాటించేందుకు రూ.200 ఇవ్వాలని సిబ్బంది డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.
ట్రక్ డ్రైవర్ ఈ వ్యవహారాన్ని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది. వీడియో వైరల్ కావడంతో అధికారులు వెంటనే ప్రాథమిక విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రాథమిక విచారణలో ఘటనకు సంబంధించి విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ పాత్రను గుర్తించినట్లు సమాచారం.ఈ అంశంపై పూర్తి స్థాయి శాఖాపరమైన విచారణ కొనసాగుతోందని, విచారణ నివేదికను కరీంనగర్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (నోడల్ అధికారి)కి సమర్పించినట్లు తెలిసింది. సంబంధిత కానిస్టేబుల్‌పై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా సస్పెన్షన్‌కు సిఫారసు చేస్తూ ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు విశ్వసనీయ సమాచారం.

**వసూళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారుల దృష్టి ఎక్కడ?**

ఒక ఉద్యోగిపై చర్యలు తీసుకోవడంతోనే సమస్యకు పరిష్కారం లభిస్తుందా? లేక చెక్‌పోస్ట్‌లో విధులు నిర్వహిస్తున్న మొత్తం సిబ్బంది పనితీరుపై సమగ్ర విచారణ అవసరమా? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. ఒక వ్యక్తి చేసిన తప్పిదంగా వ్యవహారాన్ని పరిమితం చేయకుండా, చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీలు, విధుల కేటాయింపు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.

**వసూళ్ల పుట్ట పగిలినట్టేనా?**

ఉమ్మడి నిజామాబాద్ ఎక్సైజ్ డివిజన్ పరిధిలోని సలబత్‌పూర్‌లో అబ్కారి శాఖ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ కొనసాగుతోంది. గతంలో అక్కడ ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌లో వాణిజ్య పన్నుల శాఖ, రవాణా శాఖలకు సంబంధించిన తనిఖీలు జరిగేవి. జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత వాణిజ్య పన్నుల శాఖ చెక్‌పోస్ట్ తొలగించగా, అనంతరం రవాణా శాఖ చెక్‌పోస్ట్ కూడా ఎత్తివేశారు.ప్రస్తుతం అక్కడ అబ్కారి శాఖ చెక్‌పోస్ట్ మాత్రమే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీల పేరుతో అక్రమ వసూళ్లు జరుగుతున్నాయన్న ఆరోపణలు గతంలోనూ వినిపించినట్లు స్థానిక వర్గాలు పేర్కొంటున్నాయి. గతంలో ఈ చెక్‌పోస్ట్‌పై ఏసీబీ తనిఖీలు, దాడులు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయని సమాచారం.అయితే ప్రస్తుతం వెలుగులోకి వచ్చిన వీడియో నేపథ్యంలో గతంలో వచ్చిన ఆరోపణలపై కూడా ఉన్నతాధికారులు సమగ్రంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చెక్‌పోస్ట్‌లో పోస్టింగ్‌లు, విధుల కేటాయింపులు, సిబ్బంది పర్యవేక్షణపై పారదర్శకంగా విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

**అబ్కారి శాఖను వివాదాలు వీడేనా?**

నిజామాబాద్ డివిజన్ అబ్కారి శాఖకు సంబంధించి ఇటీవల కాలంలో పలు వివాదాలు వెలుగులోకి రావడం చర్చనీయాంశంగా మారింది. గత నెలలో నిజామాబాద్ ఈఎస్ మల్లారెడ్డిని ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అంతకుముందు




బిచ్కుంద అబ్కారి ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన ఘటన కూడా చోటుచేసుకుంది.ఇలాంటి పరిణామాల నేపథ్యంలో సలబత్‌పూర్ చెక్‌పోస్ట్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన వసూళ్ల ఆరోపణలు అబ్కారి శాఖకు మరో తలనొప్పిగా మారాయి.

**అధికారులకు హెచ్చరిక..**

చెక్‌పోస్ట్‌ల ఏర్పాటు ఉద్దేశం అక్రమ మద్యం, మత్తు పదార్థాల రవాణాను అడ్డుకోవడం. కానీ తనిఖీల పేరుతో వాహనదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజమైతే అది శాఖ ప్రతిష్ఠకే మచ్చ. ఒక కానిస్టేబుల్‌పై చర్యలతో వ్యవహారాన్ని ముగించకుండా.. చెక్‌పోస్ట్‌లో మొత్తం వ్యవస్థపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులెవరైనా కఠిన చర్యలు తీసుకోవాలి.ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించే అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయడంతో పాటు చెక్‌పోస్ట్‌లలో పారదర్శకత పెంచేందుకు సీసీ కెమెరాల పర్యవేక్షణ, ఆకస్మిక తనిఖీలు, సిబ్బంది విధులపై నిరంతర నిఘా వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.సలబత్‌పూర్ చెక్‌పోస్ట్ వ్యవహారంపై జరుగుతున్న పూర్తి స్థాయి విచారణలో అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయా? ఒక్కరిపైనే చర్యలతో సరిపెడతారా? లేక బాధ్యులందరిపై చర్యలు తీసుకుంటారా? అనేది వేచి చూడాలి.

# పరిపాలన చేతకాక మా ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారు

పోతంగల్ / జూలై 30 / జన సంఘర్షణ:
పరిపాలనను సక్రమంగా నిర్వహించడంలో విఫలమవుతున్న ప్రభుత్వం తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు గత ప్రభుత్వంపై నిందలు వేస్తోందని బీఆర్ఎస్ పోతంగల్ మండల పెద్దలు డాక్టర్ ,ఎం.ఏ. హకీం విమర్శించారు.కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లోనూ తమ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ అందించిందని ఆయన గుర్తుచేశారు. తాము అధికారంలోకి వచ్చే సమయానికి గత ప్రభుత్వం కూడా ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను తమకు అప్పగించిందని తెలిపారు.తమ ప్రభుత్వం రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చుతూ, తెలంగాణను సంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్ది ప్రస్తుత ప్రభుత్వానికి అప్పగించిందని హకీం పేర్కొన్నారు. ప్రస్తుతం పరిపాలనను సక్రమంగా నిర్వహించలేక ప్రజా సమస్యలకు పరిష్కారం చూపకుండా, గత ప్రభుత్వంపై నిందలు వేయడం సరికాదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు విద్యార్థులు, రైతులు, పేదల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని ఎం.ఏ. హకీం డిమాండ్ చేశారు.




# రేషన్‌కార్డుల ఈ-కేవైసీకి నేడే ఆఖరు తేది

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 30(జన సంఘర్షణ)
ఈ–కేవైసికి లబ్ధిదారులంతా వెంటనే ఆన్‌లైన్ చేయించుకోవాలని లేదంటే రేషన్ బంద్ అవుతుందని డీఎస్ఓ నిత్యానంద్ గురువారం విలేకరుల సమావేశంలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 84శాతం ఈకేవైసీ పూర్తయినట్లు చెప్పారు.ఇప్పటి వరకు ఈకేవైసీ చేయించుకోని లబ్ధిదారులంతా తప్పనిసరిగా ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని రేషన్ షాప్‌ల డీలర్లు తమ పరిధిలో రేషన్ పొందుతున్న లబ్ధిదారుల ఈ––కేవైసీని కూడా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన రేషన్ కార్డుదారులు తమ సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించి ఈనెలాఖరుగా ఈ–– కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు.

# పేకాటలో పట్టుబడిన కానిస్టేబుల్ సస్పెన్షన్

- శాఖా నియమావళిని ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదు.. ఉన్నతాధికారుల ఘాటు హెచ్చరిక




ఖమ్మం వేంసూర్/, జూలై 30:/(జన సంఘర్షణ)
పేకాట స్థావరంపై పోలీసులు నిర్వహించిన దాడిలో పట్టుబడిన ఏఆర్ కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ ఖమ్మం పోలీస్ కమిషనర్ సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడంతో పాటు పోలీసు శాఖ క్రమశిక్షణా నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారణ కావడంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ నెల జూలై 19న ఖమ్మం జిల్లా వేంసూర్ మండలం అమ్మపాలెం గ్రామ శివారులో కంచర్ల వెంకటేశ్వరరావు అలియాస్ జయం, శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న పేకాట స్థావరంపై వేంసూర్ ఎస్సై కవిత నేతృత్వంలోని పోలీసులు ఆకస్మికంగా దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 22 మందిని అదుపులోకి తీసుకుని, సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేశారు. పట్టుబడిన వారిలో సత్తుపల్లి టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ (డ్రైవర్) మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్ కూడా ఉండటం పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు చట్టాలను పాటించాలని సూచించాల్సిన పోలీసు సిబ్బందే చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనడం శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యగా ఉన్నతాధికారులు తీవ్రంగా పరిగణించారు. ఈ ఘటనపై సమగ్రంగా పరిశీలించిన అనంతరం, విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించడంతో పాటు పోలీసు శాఖ క్రమశిక్షణా నియమాలను ఉల్లంఘించినందుకు కానిస్టేబుల్ మహమ్మద్ ఇమ్రాన్ షరీఫ్‌ను తక్షణ ప్రభావంతో సస్పెండ్ చేస్తూ ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఉత్తర్వులు జారీ చేశారు.

**పోలీసు సిబ్బందికి ఘాటు హెచ్చరిక..**

"చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులే చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదు" అని ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వ్యవహరించే సిబ్బందిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట, గ్యాంబ్లింగ్, అక్రమ మద్యం, గంజాయి తదితర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పోలీసు సిబ్బంది దూరంగా ఉండాలని, విధి నిర్వహణలో నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యతాయుత వైఖరిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. శాఖ నియమావళిని ఉల్లంఘించి ప్రజల విశ్వాసానికి భంగం కలిగించే ఏ పోలీసు సిబ్బందినీ క్షమించే ప్రసక్తే లేదని ఉన్నతాధికారులు తేల్చిచెప్పారు.ఈ సస్పెన్షన్ చర్య పోలీసు శాఖలోని ఇతర సిబ్బందికి కూడా స్పష్టమైన హెచ్చరికగా, క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనే సందేశంగా నిలిచింది.

# కల్దుర్కిలో వర్ష బీభత్సం.. నిరాశ్రయులైన కుటుంబాలు

- భారీ వర్షాలకు కూలిన ఇళ్లు..
- బాధితులను ఆదుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి

బోధన్ మండలం, జూలై 30 (జన సంఘర్షణ):




బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వర్షాల ధాటికి గ్రామంలో పలు ఇళ్లు దెబ్బతినడంతో కొన్ని కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నాయి. భారీ వర్షాలకు బంటు గంగాధర్, జింకల లక్ష్మణ్, అవిటి లింగవ్వ, శంకర్, ఆవుల గంగమని, బాగారి యశ్వంత్, ముత్తవ్వ తదితరులకు చెందిన ఇళ్లు దెబ్బతిన్నాయి. కొన్ని ఇళ్లలో గోడలు బలహీనపడటంతో ఎప్పుడు కూలిపోతాయోనన్న భయంతో బాధిత కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాయి. ఇళ్లు దెబ్బతినడంతో బాధిత కుటుంబాలకు నివాసం, భద్రత విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాలు మరింత కొనసాగితే పరిస్థితి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాల కారణంగా ఇళ్లు కోల్పోయి ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలను అధికారులు వెంటనే గుర్తించి, నష్టాన్ని అంచనా వేసి తక్షణ సహాయం అందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. అవసరమైతే బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, తాత్కాలిక వసతి కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పేద కుటుంబాల ఇళ్లు కూలిపోయి వారు నిరాశ్రయులుగా మారుతున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా స్పందించి, లినష్టపరిహారం అందించి ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు గ్రామంలో పర్యటించి పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకరంగా ఉన్న ఇళ్లలోని కుటుంబాలకు భద్రత కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

జన సంఘర్షణ

శుక్రవారం
31 జూలై 2026

## లెనిన్ సరికొత్త రికార్డులు

**వందకోట్ల క్లబ్బులో అఖిల్ లెనిన్ చేరిక**




టాలీవుడ్ యువ సామ్రాట్ అఖిల్ అక్కినేని కెరీర్‌లో ఓ సరికొత్త చరిత్రాత్మక అధ్యాయం మొదలైంది. ఆయన నటించిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ లెనిన్ చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తూ, ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్ల మైలురాయిని విజయవంతంగా అధిగమించింది. దీంతో అఖిల్ కెరీర్‌లో తొలి బ్లాక్ బస్టర్‌ను నమోదు చేయడంతో పాటు తొలి రూ.100 కోట్ల సినిమాగా రికార్డుల కెక్కింది. జూలై 10న భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా, తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టించింది. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ముఖ్యంగా సినిమాలో అఖిల్ కొత్త మేకోవర్, పవర్ ప్యాక్డ్ మాస్ యాక్షన్ సీక్వెన్స్‌లు, హై-ఓల్టేజ్ ఎమోషనల్ సన్నివేశాలు థియేటర్లలో ప్రేక్షకులను కట్టిపడేశాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, అన్నపూర్ణ స్టూడియోస్ సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో ఈ చిత్రాన్ని నిర్మించాయి. నిర్మాత నాగవంశీ, నాగార్జున అనుసరించిన పబ్లిసిటీ వ్యూహాలు సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఇక తమ అభిమాన హీరో అఖిల్ ఖాతాలో తొలి బి÷-గగెస్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ పడటంతో అక్కినేని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా విజయాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ కూడా సంతోషం వ్యక్తం చేస్తూ ప్రేక్షకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వంభరతో పోటీ పడనున్న జైలర్-2



అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకోవడానికి ఆయన అభిమానులు ఇప్పటినుంచే ఇప్పటి నుంచే ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే ఆగష్టు 22న రానున్న మెగాస్టార్ బర్త్ డే కానుకగా ఆయన నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' నుంచి అదిరిపోయే అప్‌డేట్ రాబోతున్నట్లు తెలుస్తుంది. దర్శకుడు మల్లిడి వశిష్ట తెరకెక్కిస్తున్న ఈ భారీ బ్జడెట్ చిత్రం, విజువల్ ఎఫెక్ట్స్ పనుల కారణంగా ఇంతకాలం ఆలస్యం అయినప్పటికీ, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను శరవేగంగా ముగింపు దశకు తీసుకువచ్చింది. యూవీ క్రియేషన్స్ సంస్థ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో అందాల తార త్రిష నటిస్తుండగా, ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి అద్భుతమైన బాణీలు, నేపథ్య సంగీతాన్ని అందిస్తున్నారు. కాగా, ఈ సోషియో-ఫాంటసీ
అడ్వెంచర్‌ను దసరా పండుగకు టా÷-గ్గ్÷ట్ చేస్తూ అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ ఎ÷-లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన ఆగస్టు 22న చిరంజీవి జన్మదిన వేడుకల సందర్భంగా చిత్రబృందం ప్రకటించబోతున్నట్లు సమాచారం. అయితే చిరంజీవి దసరా పండుగకు రాబోతుండటం అంతకంటే ఒక్కరోజు ముందుగానే రజనీకాంత్ జైలర్ 2 ప్రేక్షకులు రాబోతుండడంతో ఈ రెండు సినిమాలకు బాక్సాఫీస్ వద్ద బిగ్ క్లాష్ ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇక ఈ భారీ పోటీతో టాలీవుడ్ వర్సెస్ కోలీవుడ్ బాక్సాఫీస్ వార్ తారాస్థాయికి చేరడం ఖాయమని ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు.

# రామాయణ ట్రైలర్ విడుదల




అద్భుత దృశ్య కావ్యంగా మలచిన నితీశ్ తివారి ఎన్నిసార్లు విన్నా.. ఎంతమంది చెప్పినా.. ఎన్ని యుగాలు మారినా అజరామరం రామ చరితం.. 'రామాయణం' నిత్యనూతనం. ఇప్పటికే ఎన్నోసార్లు దృశ్యరూపం దాల్చిన ఈ మహాకావ్యం ఇప్పుడు మరోసారి నేటితరం ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.దర్శకుడు నితీశ్ తివారీ మలిచిన 'రామాయణ' ట్రైలర్ బ్రహ్మ ముహూర్తంలో ప్రేక్షకుల ముందుకొచ్చింది. అత్యున్నత నిర్మాణ విలువలు, అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, అబ్బురపరిచేలా ఉన్న హాలీవుడ్ స్థాయి గ్రాఫిక్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సీతారాముల కల్యాణం, వనవాసం, రామరావణుడి యుద్ధం.. ఇలా ప్రతి ఫ్రేమ్ ఆ అద్భుత గాథను కళ్లకు కడుతోంది. దేవలోకం.. భూలోకం.. పాతాళలోకం.. ముల్లోకాల్లో ఇక ఒక్కటే సామ్రాజ్యం.. రావణ రాజ్యం' అంటూ యశ్ పాత్రను పరిచయం చేస్తూ ట్రైలర్ ప్రారంభమైంది. యశ్ స్క్రీన్‌పై కనిపించిన ప్రతిసారీ తన గాంభీర్యం ప్రేక్షకులను మైమరిపించింది. 'చీకట్లను పారదోలేందుకు ప్రతి యుగంలోనూ ఆ శ్రీమహావిష్ణువు అవతారమెత్తుతాడు' అంటూ రాముడి పాత్రను తీర్చిదిద్దిన విధానం ఆకట్టుకుంది. ప్రశాంతత, ధర్మనిష్ఠను ప్రతిబింబించే రాముడిగా రణ్‌బీర్ కపూర్ ఆకట్టుకున్నారు. మొత్తం నాలుగు నిమిషాల ఈ ట్రైలర్ సినీ ప్రేక్షకులను త్రేతాయుగానికి తీసుకెళ్లింది. ట్రైలర్‌లో ఎక్కువ చర్చిస్తున్న పాత్రల్లో ఒకటి సీతాదేవి. సాధారణంగా మృదుస్వభావిగా చూపించే సీతమ్మను ఇందులో ఖడ్గం పట్టిన యోధురాలిగా చూపించారు. లక్ష్మణ రేఖ సందర్భంలో కూడా ఆమె చేతిలో ఖడ్గం కనిపించడంతో ఇందులో ఆమె పాత్రను కొత్తగా చూపించనున్నట్లు అర్థమవుతోంది. పుష్పక విమానం రామాయణంలో ఎంతో కీలకం. గతంలో వచ్చిన చిత్రాల్లో ఇది సాధారణంగా కనిపించినా.. ఈ సినిమాలో మాత్రం భారీ తామరపువ్వు ఆకారంలో ప్రత్యేక డిజైన్‌తో చూపించారు. ఇక, లంకను జయించిన తర్వాత మూడు లోకాలపై ఆధిపత్యం సాధించాలని రావణుడు సంకల్పిస్తాడు. ఈ క్రమంలో దేవేంద్రుడితో యుద్ధానికి సంబంధించిన సన్నివేశాల్లో ఐరావతాన్ని అద్భుతమైన విజువల్‌తో ఆవిష్కరించారు. సీతను అపహరించే సమయంలో రావణుడిని అడ్డుకునే జటాయువు పాత్రకు ట్రైలర్‌లో మంచి ప్రాధాన్యం దక్కింది. భారీ గరుత్మంతుడిలా, శక్తిమంతమైన రూపంలో జటాయువును చూపించడం విశేషం. శూర్పణఖ భర్త విద్యుజ్జిహ్వ పాత్రలో వివేక్ ఒబెరాయ్ కనిపించారు. రావణుడికి ఆయనకు మధ్య జరిగే ఘర్షణ చూస్తుంటే.. ఇప్పటివరకూ రామాయణంలో తెరపైకి రాని పాత్రలకు కూడా సముచిత స్థానం కల్పించినట్లు తెలుస్తోంది. రాముడి వనవాసానికి కారణమైన మంథర పాత్రను శీబా చద్దా పోషించారు. కైకేయిగా లారా దత్త ప్రత్యేకంగా కన్పించారు. శివధనుస్సు విరిచిన అనంతరం పరశురాముడు రాముడిని కలిసే ఘట్టం కూడా ట్రైలర్‌లో ఉంది. తన ధర్మ బాధ్యతలను రాముడికి అప్పగించి తపస్సు కోసం వెళ్లే పరశురాముడి పాత్రలోనూ రణ్‌బీర్ కన్పించడం ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేసింది. రాముడిని తిరిగి అయోధ్యకు తీసుకురావడానికి చిత్రకూటానికి వెళ్తాడు భరతుడు. రాముడు నిరాకరించడంతో ఆయన పాదుకలను సింహాసనంపై ఉంచి రాజ్యాన్ని పాలించిన సోదరుడిగా ఆదినాథ్ కొఠారే ఆకట్టుకున్నారు. హనుమంతుడిగా సన్నీ దేవోల్, లక్ష్మణుడిగా రవీ దూబే కూడా తమ పాత్రలకు న్యాయం చేశారు. రకుల్ ప్రీత్ సింగ్
శూర్పణఖ పాత్రలో కనిపించి ఔరా అనిపించారు. రాముడిని ఆకర్షించేందుకు ప్రయత్నించడం, లక్ష్మణుడు ఆమె ముక్కు కోసే సన్నివేశాలు ప్రత్యేకంగా నిలిచాయి. 'ప్రతీకారం తీర్చుకుంటాను శూర్పణఖ.. రాముడికి జరిగే అవమానం ఘోరంగా ఉంటుంది' అంటూ యశ్ చెప్పే డైలాగ్‌తో రామ-రావణ యుద్ధం ఎంత భీకరంగా ఉంటుందో ట్రైలర్‌లో హింట్ ఇచ్చారు దర్శకుడు. ఇక ట్రైలర్‌లో ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన మరో విషయం.. నేపథ్య సంగీతం.. ప్రపంచ ప్రఖ్యాత సంగీత దర్శకుడు హాన్స్ జిమ్మర్‌తో పాటు ఏ.ఆర్. రెహమాన్ అందించిన సంగీతం సినిమా స్థాయిని మరింత పెంచేలా ఉంది. విజువల్స్‌కు తగ్గట్టుగా వినిపించిన సంగీతం.. ప్రతి సన్నివేశానికి వీక్షకులు లీనమయ్యేలా ఉంది. 'రామాయణ' ట్రైలర్ కేవలం ఓ సినిమా ప్రమోషన్‌లా కాకుండా భారతీయ ఇతిహాసాన్ని ప్రపంచ స్థాయిలో ఆవిష్కరించే మహత్తర సినీ ప్రయాణానికి నాందిగా నిలిచింది. మొదటి భాగం ఈ ఏడాది దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో విజువల్స్ ఆకట్టుకునేలా ఉన్నాయి రూ.4000 కోట్ల బ్జడెట్‌తో ఈ చిత్రం రూపొందుతోంది. రామానంద్ సాగర్ ఆవిష్కరించిన ధారావాహికలో రాముడిగా కనువిందు చేసిన అరుణ్ గోవిల్ ఇప్పుడు దశరథుడిగా నటిస్తున్నారు. సీబా చద్దా.. మంథర పాత్ర పోషిస్తుండగా, శిశిర్ శర్మ వశిష్ఠ మహర్షిగా, అజింక్య దేవ్ విశ్వామిత్ర మహర్షిగా చేస్తున్నారు.

# మరో లవ్ గ్రాక్ మూవీ శ్రీనివాస మంగాపురం

**ఆకట్టుకున్న జయకృష్ణ, రాషా తండానీ నటన**




ఘట్టమనేని కుటుంబం నుంచి యువ హీరోగా పరిచయమవుతున్న జయకృష్ణ, ప్రముఖ నటి రవీనా టండన్ కూతురు రాషా తడాని జంటగా నటించిన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. 'ఆర్‌ఎక్స్ 100', మంగళవారం వంటి సంచలన చిత్రాల తర్వాత దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ చిత్రంపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. మోహన్ బాబు, శ్యామ్, బ్రహ్మాజీ వంటి హేమాహేమీలు ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ. దర్శకుడు అజయ్ భూపతి కూడా 'శ్రీనివాస మంగాపురం' కోసం ఇదే రొటీన్ మాస్ కమర్షియల్ బాటపట్టారు. స్టోరీ పరంగా పెద్దగా కొత్తదనం లేకపోయినా.. విలన్ క్రూరత్వం, హీరోయిన్ వెనక హీరో పడే లవ్ ట్రాక్, మధ్య మధ్యలో వచ్చే పాటలతో ప్రథమార్థం సాగిపోతుంది. జై కృష్ణ తన డాన్సులతో అలరించగా, నరేష్, బ్రహ్మాజీల కామెడీ మంచి రిలాక్సేషన్ ఇస్తుంది. ద్వితీయార్థంలో వచ్చే ఫ్లాష్ బ్యాక్, హీరో హీరోయిన్ల అసలు కథ, యాక్షన్ సీక్వెన్సెస్ ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాయి. తన గత చిత్రాల తరహాలో కాకుండా, అజయ్ భూపతి ఎలాంటి రిస్క్ తీసుకోకుండా పూర్తిగా 'సేఫ్ గేమ్' ఆడేశారు. పకడ్బందీ స్క్రీన్ ప్లే, బలమైన క్యారెక్టరైజేషన్స్‌పై మరికాస్త దృష్టి పెట్టి ఉంటే ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామా మరో స్థాయిలో ఉండేది. జయకృష్ణ, రాషా తడాని తమ తొలి సినిమాతోనే అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా జయకృష్ణ ఎమోషనల్ సన్నివేశాల్లో మంచి పరిణతి చూపించాడు. డాన్సులు, యాక్షన్ సీక్వెన్స్‌లలోనూ ఆకట్టుకున్నాడు. రాషా తడాని కూడా తన అందం, అభినయంతో తొలి చిత్రంతోనే మంచి మార్కులు కొట్టేసింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకే హైలైట్‌గా నిలిచింది. మోహన్ బాబు తన సీనియారిటీతో, పవర్ ఫుల్ ఇంటెన్సిటీతో పాత్రకు పూర్తి వన్యాయం చేశారు. కిక్ శ్యామ్, అజయ్ తమ విలనిజంతో సినిమాను నిలబెట్టగా.. బ్రహ్మాజీ, నరేష్‌ల కామెడీ అక్కడక్కడా నవ్విస్తుంది. దర్శకుడు అజయ్ భూపతి ఎంచుకున్న లవ్ అండ్ ఫ్యాక్షన్ బ్యాక్‌డ్రాప్ బాగుంది.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co